AL - HILAL

నెలవంక

మాస పత్రిక

Vol 7, Issue: 54 April - 2011 مجلة الهلال (باللغة التلغوية) – ملحق مجلة البشرى

సృష్టిలో దేవుని నిదర్శనాలు



పచ్చదనం ప్రగతికి సోపానం

పరిసరాలు కాలుష్యపూరితం కాకూడదని, వాతావరణ కాలుష్యం ద్వారా మానవులకు ఎలాంటి హాని జరగకూడదని, స్వచ్ఛమైన ఆక్సిజన్ కోసం అల్లాహ్ వృక్షాలను సృష్టించాడు. అయితే మనిషి చెట్లను తన స్వార్థ కోసం నిర్దాక్షిణ్యంగా నరికేస్తున్నాడు. దాదాపు 14 వందల సంవత్సరాల పూర్వం చెట్ల ప్రాముఖ్యతను గురించి పవిత్ర ముహమ్మద్ (స) నొక్కి వక్కాణించారు. "మొక్క నాటిన, పంట పండించిన వ్యక్తికి, అందులో నుండి పక్షులుగానీ, మనుషులుగానీ తింటే పుణ్యం లభిస్తుంది". (తిర్మిజీ) మరో హదీసులో - "మీ చేతిలో మొక్క ఉంది. దాన్ని మీరు నాటాలనుకుంటున్నారు. ఇంతలో ప్రళయ శంఖం పూరించబడింది; అయినా మీరు ఆ మొక్కను భూమిలో నాటడానికి ప్రయత్నించండి" అని ఉంది. (మస్నద్ అహ్మద్)

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

ఉచితం



ఓ మానవుడా! నువ్వు నీ ప్రభువును చేరుకునే వరకూ ఈ సాధనలోనే (ఈ కఠోర పరిశ్రమ లోనే) నిమగ్నుడవై ఉండి, తుదకు ఆయన్ను చేరుకుంటావు..... సాయం కాలపు ఎర్రని కాంతి తోడు! రాత్రి తోడు! అది తనలో లీనం చేసుకునే వస్తువుల తోడు! పూర్ణ చంద్రుని తోడు! నిశ్చయంగా మీరు క్రమేణా ఒక స్థితి నుండి మరో స్థితికి నిరాఘాటంగా సాగిపోతుంటారు".

(ఇన్షిఖాక్: 9-19)

English Madrasa
For Islamic Studies

Admission Open to All Nationalities Boys and Girls of age 4 to 12



On Saturdays
from 9:00 am to 12:30 pm .

Transportation Facility Available from all over Kuwait

Please Contact:

Coordinator	Principal	Edu. Board	
97130093	99309623	97261957	94476427 55532747

E-mail : englishmadrasa@gmail.com

Run By :
Education Board,
Kerala Islamic Group (KIG)
Kuwait

ANOOB 97602546

సామాజిక, సాంస్కృతిక, సందేశాత్మక మాస పత్రిక

నెలవంక

(AL-HILAL MONTHLY)

Vol 7, ISSUE: 54
April 2011

CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Syed Abdus Salam Omeri

EDITORIAL BOARD
Sk. Habeebur Rahman Jamaee
Sk. Abdus Salam Omeri
Sk. Muhammad Bilal
Tahera Begum

PHONE
Syed Abdus Salam Omeri
97248933

FAX
22400057

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT

PUBLISHED BY
IPC
Islam Presentation Committee
Kuwait
www.ipc.org.kw

DESIGN
Nader Belal

مؤسسة زخرف للدعاية والإعلان
Zukhruf Advertising Agency
www.zukhruf.net
Tel. 99993072

ఈ సంచికలో....

జర భద్రం! ---------- 2
ధర్మో రక్షితే రక్షితః ---------- 3
దానవుణ్ణి జయించిన మానవుడు ---------- 4
సృష్టిలో దేవుని నిదర్శనాలు ---------- 6
నేను ఇబ్రాహీమ్ ప్రార్థనా ఫలాన్ని.---------- 8
విస్తృత అర్థాన్నిచ్చే విశిష్ట వచనాలు---------- 10
హజ్రత్ ఉమర్ (ర)---------- 11
మనో వికాస ప్రదాయిని సమాజు---------- 12
కవితా కుసుమాలు---------- 13
పూ పరిమళం---------- 14
జ్ఞానామృతం---------- 15
ఐపిసి వార్తలు---------- 16
నెలవంకతో నా అనుబంధం---------- 18
నేటి బాలలే రేపటి పౌరులు---------- 19
సెల్‌ఫోన్ మర్యాద---------- 20



لا تحسبوه ماء إنه سراب مجرد! ◀ الكارثة في يابان ◀ إذا صح القلب صح الجسد ◀ آيات الله في الآفاق والأنفس ◀ من الذبيح.إسماعيل أم إسحاق؟ ◀ جوامع الكلم ◀ سيرة سيدنا عمر رضي الله عنه ◀ دور الصلاة في تطوير الذات ◀ نشيد (إنما توفون أجوركم) ◀ أقوال ذهبية ◀ اختبر معلوماتك أخبار اللجنة ◀ ذكرياتي مع الهلال ◀ روضة الأطفال ◀ آداب في استعمال الهاتف

జర భద్రం!

'మోసం!'

'పచ్చి మోసం... గల్లీ నుండి ఢిల్లీ వరకూ... 2జి స్కామ నుండి 20, 20 మ్యాచ్‌ల వరకూ... అత్తరు అమ్మే వ్యక్తి నుండి అంతర్జాతీయ స్థాయి వరకూ అంతా మోసం!!'

ఇందులో స్విట్జర్లాండ్ సెట్టింగులూ ఉన్నాయి. మాఫియా లీడర్ల ఫిట్టింగులూ ఉన్నాయి. పొలిటికల్ పంచ్ డైలాగులూ ఉన్నాయి. పోప్‌ల పాప కృత్యాలూ ఉన్నాయి. నిత్యానందుల అశ్లీల నృత్యాలూ ఉన్నాయి. పీర్ ముర్నిడ్‌ల సెటైర్‌లూ ఉన్నాయి. సామాన్యుల సెంటిమెంట్లూ ఉన్నాయి. అవినీత అధికారుల కుంభ కోణాల రోమాంటిక్ సీన్లూ ఉన్నాయి. (అ)సత్యం అరచేతి స్వర్గాలూ ఉన్నాయి. చిత్ర సీమ నిర్మాతల మాదకద్రవ్య గోత్రాలూ, నీలి చిత్రాలూ ఉన్నాయి. కక్కుర్తి నాయకుల ధన దాహాలూ ఉన్నాయి. బాధ్యత లేని వ్యాపారవేత్తల భాగోతాలూ ఉన్నాయి. ఇది మనందరి జీవితాల్ని ఏదో ఒక విధంగా ప్రభావితం చేసే కథ! సమాజమే వేదికయితే... ఆ నాటకం పేరు - మోసం!

మోసం స్వభావం నలుపు. అది మనిషి జీవితాన్ని కటిక చీకట్లలోకి నెట్టేస్తుంది. చీకటి మసక తొలగక ముందే కుబేరులైపోవాలన్న ఆత్రం మనిషిని మృగస్థాయికి దిగజార్చుతుంది. మోసానికి, పచ్చి మోసానికి పాల్పడే మనిషి అవయవాలకే గనక నోరున్నట్లయితే.. అవే గనక బోనెక్కి సాక్ష్యం చెప్పే స్వేచ్ఛను కలిగి ఉంటే.. మోసగాళ్ళకు శిక్ష ఖరారు చేయడానికి లక్ష సంవత్సరాల క్యాలెండర్ తయారు చేయాలి. ఆ దుర్మార్గపు కథలు వినలేక, చూడలేక షైతాన్ కూడా సిగ్గుతో నిలువ నీరైపోతాడు. 'మనిషి తననే మించి పోయాడా' అని విస్తుబోతాడు. తన వ్యూహం ఫలించిందని సంబర పడతాడు కూడా.

చట్టం కళ్ళకు గంతలు కట్టి దాన్ని తమ చుట్టంగా మార్చుకున్న వారి ఆగడాలను నిత్యం గమనిస్తున్న దేవుడు - ఇక్కడ తేలని వారి లెక్కల క్షీరనీర న్యాయం కోసం పరలోకాన్ని పెట్టాడు. అక్కడ వారి బండారమంత బైట పడుతుంది. అప్పుడు వారి చెవులు, వారి కళ్ళు, వారి చర్మాలు వారు (ప్రపంచంలో ఉన్నప్పుడు) చేసిన పాప కృత్యాల గురించి సాక్ష్యమిస్తాయి. అప్పుడు వారు దైవం ఇచ్చే తీర్పు నుండి, వేసే శిక్ష నుండి తప్పించుకు పారిపోలేరు.

ఇంతకీ జరిగిందేమిటి?
ఇది అక్షరాల కువైట్‌లో జరిగినదే! జరుగుతున్నదే!!

పాత షైతాన్ ఖత 10లో శ్రీను అనబడే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కడప జిల్లా నివాసి అయిన ఈ సోదరుని మరణానికి కారణం మోసం! 'వీవా' తరపు నుంచి, 'వతనియా, ఈజీ' తరపు నుంచి 20 వేలు, 30 వేల దీనార్లు మీరు గెలుచుకున్నారు' అని చాలా మందికి వచ్చే ఆకాశరామన్న ఫోన్ కాలే ఇతనికీ వచ్చింది. ఆ పైకం చేతికి ముట్టాలంటే 100 దినార్ల వీవా కార్డులు కొని నెంబరు మెసెజ్ చేయవలసిందిగా డిమాండు కూడా అవతలి నుంచి వినబడింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అతనికి అది ఓ మెరుపు కలగా తోచింది. వందే కదా! అని పంపాడు... తర్వాత 20, 50, 100 అంటూ ఏడు వందల దీనార్లు దండుకున్నాడు ఆ దుర్మార్గుడు. దాదాపు 40 రోజులపాటు సాగిన 'ఈ నాటకం ఒళ్ళి బూటకం' అని తెలిసి జీర్ణించుకోలేకపోయాడు. భార్య, ఇద్దరు పిల్లలున్న ఈ ఆంధ్రుడు ఆ రాత్రి ఏం ఆలోచించాడో ఏమో, తెల్లారేకల్లా శవమై తేలాడు. ఒక దగుల్బాజీ దగాకు ఓ నిండు జీవితం బలయ్యింది! ఇక్కడ ధనం ఇతన్ని మోసగించింది.

కువైట్‌కి వచ్చి 7 నెలలయింది. ఎవరూ అంతగా తెలియదు. కంపెనిలో తనతో పని చేసే సహోద్యోగులనే నమ్ముకున్నాడు. అలా నమ్మిన వ్యక్తుల్లో ఓ బెంగాలీ ఉన్నాడు. ఒక రోజు బ్యాంక్ కార్డు ఇస్తూ సీక్రెట్ నెంబరు చెప్పి డబ్బు తీసుకురమ్మని పురమాయించాడు. ఒకే చోట పని చేసే వారి మధ్య ఇటువంటివి సహజంగా జరుగుతుంటాయి. అయితే ఆ పొరపాటే మన కరీమ్ నగర్ సోదరుని జీవితాన్ని జైలు పాలు చేసింది. కారణం 'కార్డు ఆ బెంగాలీది కాదు; కొట్టేసినది. అయితే కెమెరా కళ్ళు ఈ అమాయకుణ్ణి దోషిగా నిలబెట్టాయి. ఇక్కడ నమ్మకం ఇతన్ని మోసగించింది.

'ం' అనబడే ఇతను చిత్తూర్ నివాసి. 'టి' అనే వ్యక్తి 'ం' అనబడే ఈ అబ్బాయికి క్రికెట్ బ్యాట్ ఇస్తూ - 'నువ్వెలాగో అబ్బాసియా వెళుతున్నావు కదా! అక్కడున్న నా సోదరునికి ఈ బ్యాట్‌ని చేరవేయవూ ప్లీజ్!' అన్నాడు. ఈ చిన్న సహాయం కూడా చేయకపోతే స్నేహానికి విలువేముంటుందని తలచిన ఇతను అబ్బాసియా చేరుకోని ఆ బ్యాట్ ఇచ్చే సమయంలో పోలీస్ రైడ్ జరిగింది. పట్టుబడ్డాడు. కటకటాల వెనక్కి వెళ్ళాడు. కారణం ఆ బ్యాట్‌లో డ్రగ్స్ ఉంది!? ఇక్కడ స్నేహం ఇతన్ని మోసగించింది!!

'వరసకు అల్లుడు కదా!' అని రూములో చోటిచ్చినందుకు 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు దగా పడిన ఓ మామ. ఇక్కడ మోసం చేసింది బంధుత్వం. ధనాన్ని, నమ్మకాన్ని, స్నేహాన్ని, బంధాన్ని తప్పు పట్టడం మా ఉద్దేశ్యం కానే కాదు. చెడు అనేది ఈ విధంగా కూడా జరగవచ్చు అని తెలియజేసి జనుల్ని నిత్య చైతన్యవంతుల్ని చేయడమే మా అభిమతం. సో, జర భద్రం!

అభిమాన సోదరుల్లారా! ఈ పంక్తుల్ని చదువుతున్నపుపడు - ఆఁ ఇందులో కొత్తేముందని కొట్టిపారేయకండి. ఎదో సమచారాన్ని అందజేయాలన్న ఉద్దేశ్యంతో వ్రాసినవి కావు ఈ పంక్తులు. ప్రతి విషయాన్ని అది అంతర్జాతీయమైనదైనా, ప్రాంతీయమైనదైనా మనం త్వరగా మరచిపోతుంటాము. అందుకే మళ్ళీ మళ్ళీ చదవండి. మిమ్మల్ని మీరు వారి స్థానంలో ఒక్క క్షణం ఊహించుకోండి. భయమేస్తుంది కదూ! సో, బి అలర్ట్!!

జైలు పాలయిన వారిలో పైవంటి అమాకులే కాక, క్షణికావేశంలో, సారాయి మైకంలో నేరాలు చేసిన వారూ ఉన్నారు. అనుమానంతో భార్యను చంపినవారూ ఉన్నారు. పరమ కిరాతకులూ, శాడిస్టులూ ఉన్నారు. అమ్మాయిల్ని తెప్పించి వ్యాపారం చేయించేవారూ ఉన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వ్యాపారస్తులూ ఉన్నారు. చట్టానికి పట్టుబడక ముందు వీరులు. శూరులమని బార చాచి తిరిగిన వీరు ప్రస్తుతం ఊచలు లెక్కబెడుతూ బోరుమని విలపిస్తున్నారు. సో, వీర్ బాలక్!

అభిమాన సోదరుల్లారా! 'లా జరర, వలా జిరార్ - స్వయంగా మనం నష్టానికి గురి కాకూడదు. మన వల్ల ఇంకొకరికి నష్టం వాటిల్లకూడదు' అన్నది ఇస్లాం హితోక్తి. కాబట్టి భారతీయులమైన మనం చేసే నేరం వల్ల 'మచ్చ' మన జీవితానికే కాదు, దేశానికి కూడా అన్న విషయాన్ని విస్మరించకండి. దేశం గర్వించేలా మనం జీవించాలేగానీ, ఛీ అనేటట్టు కాదు. మీరందరి బంగారు భవిష్యత్తును ఆశిస్తూ..!!


అబ్దుస్సలాం





ధర్మో రక్షితే రక్షితః

అతి ప్రియ





నిన్న మొన్నటి మాట –

అనేక దేశాల్లో సునామీ సృష్టించిన భీబత్సం అంతా ఇంతా కాదు. దీనివల్ల లక్షలాది మంది మట్టిపాలు కావటం, కొన్ని దీవులు నామరూపాల్లే కుండా తుడుచిపెట్టుకుపోవడం సభ్య ప్రపంచమంతటికీ ఒక దుర్భర విషాద వార్త. అదే విధంగా ఈరాన్లో, చైనాలో, రష్యాలో తీవ్ర భూకంపం వచ్చిన విషయమూ అందరికి విదితమే. అవి మిగిల్చి వెళ్ళిన విషాదాన్ని మరచిపోయే లోపే – ఇంగ్లాడ్‌లో భూప్రకంపనలొచ్చాయని, జపాన్‌లో భూ ప్రకంపనలతోపాటు సునామీ భీబత్సం సృష్టి స్తున్న వార్తలు, మహా భయంకర దృశ్యాలు మానవ మేధకు సవాలుగా నిలుస్తున్నాయి. ఈ ఉపద్రవంలో దాదాపు 15000 వేల మందికి పైగా వ్యక్తులు మరణించారు. వందలకొలది మంది గల్లంతయ్యారు. మూడు తీర ప్రాంతా ల్లోని 90 శాతం ఇల్లు కొట్టుకుపోయాయి. 55 లక్షల మందికి విద్యుత్ సౌకర్యం నిలిచి పోయింది. శిధిలాల్లో కూరుకుపోయిన వారిని కాపాడటానికి సైన్యంతోపాటు సహాయ విభా గాలకు చెందిన 50 వేల మంది రంగంలో దిగారు. 300 విమానాలు, 40 నౌకలతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తు న్నారు. విశ్లేషకుల అంచనా ప్రకారం గత 140 ఏళ్ళ నుంచి ఇప్పటి వరకు ఇంత తీవ్రమైన భూకంపం (8.9 తీవ్రత) నమోదు కాలేదు. పరోక్షంగా దీని ప్రభావం ప్రపంచ మంతా పడే అవకాశముందన్నది నిపుణుల మాట. ఇది ఇలా ఉంటే –

ప్రతీ ఏటా చిన్నవిగాని, ఒక మోస్తరుగాని ప్రపంచంలో సుమారు 10 లక్షల భూప్రకం పనలు వస్తుంటాయి అన్నది ఓ అంచనా. వీటిలో సగటు 20 పెద్దవి. ఈ ఇరవైలో కనీ సం ఒక్కటైనా మహా విపత్కరమైనదని, వీటినే 'సిస్మిటిక్ బెల్ట్స్' అంటారన్నది శాస్త్రవేత్తల మాట. ఏది ఏమైనా ఇటువంటి విపత్తులు ఎక్కడ వచ్చినా మనం మాత్రం మనవంతు సహాయం చేయాలి. ఇక అసలు భూప్రకంప నలు పూర్వంగానీ, ప్రస్తుతంగానీ ఎందుకు వచ్చాయి; వస్తున్నాయి అన్న ప్రశ్నకి సైన్స్ చూపే కారణాలు నిజమే అయినా; ఆధ్యా త్మిక వెలుగులో వాటని గ్రహించేందుకు ప్రయత్నిద్దాం!

ఈ మహోపద్రవాలు, సూచనలు సృష్టిలో దేవుని సంప్రదాయంలోని భాగాలు. దేవుడు సర్వ శక్తిమంతుడు. మహా బలశాలి, ఘనా ఘనుడు; వివేకవంతుడు అనడానికి ఇవి ప్రత్యక్ష నిదర్శనాలు. అలాగే భూవాసులు ఎంత కలిమి, బలిమి గలవారైనా, ఏన్ని ప్రతిభాపాటవాలు గలవారైనా, ఎన్ని శక్తి సామర్థ్యాలు గలవారైనా బలహీనులే. దేవుని అవసరం వారికి ఎప్పుడూ ఉండనే ఉంటుంది అనడానికి ఇవి గొప్ప సాక్ష్యం. యుగాల తర బడి మనిషి సాధించిన ప్రగతిని, అభివృద్ధిని ఈ ఉపద్రవాలు తృటిలో తుడిచి పెట్టేస్తాయి. ఇక కారణాల్ని అన్వేషిస్తే –

'బంధుత్వ సంబధాల విచ్ఛితికి మనిషి పాల్ప డినప్పుడు, మానవ సంబధాలను మాధ్య మంగా చేసుకుని డబ్బు కూడబెట్టుకోవాలను కున్నప్పుడు, సమాజంలో సంపన్న వర్గాల్లో పిసినారితనం ప్రబలినప్పుడు, అయోగ్యులకు జాతి బాధ్యత అప్పగించబడినప్పుడు, సమాజ శ్రేయస్సు ప్రజా సంక్షేమం గురించి అలగా జనాలు వాగ్బాణాలు సంధించినప్పుడు, మద్య సేవనం, మగువ లోలత్వం, అశ్లీలత, అనైతి కతలు పెచ్చరిల్లినప్పుడు, నీచ మానవులు ధర్మాధిపతులుగా చెలామణి అయినప్పుడు, యుక్తాయుక్తాల, ధర్మాధర్మాల నిమిత్తం లేకుం డా యదేచ్ఛగా ఫత్వాలు, తీర్పులు జారీ చేసి నప్పుడు, సంగీత వాయిద్యాలు ఎక్కువైపోయి నప్పుడు, వ్యభిచారం–వడ్డీ సర్వసాధారణమై పోయినప్పుడు, ధర్మాన్ని కాపాడుకోవడం అరచేతితో నిప్పుకణికను పట్టుకున్నంత కష్ట తరమైపోయినప్పుడు, సిగ్గొదిలిన అలగా జనా లకు ప్రజలు బ్రహ్మరథం పట్టినప్పుడు, దుర్మా ర్గులు, ధూర్తులకు సభలు సమావేశాలు ఏర్పాటు చేసి సన్మాలు చేసినప్పుడు, పిల్లల్లో పేరెంట్స్ పట్ల గౌరవం, ప్రభువు పట్ల భయం అంతరించినప్పుడు ఉపద్రవాలు, భూప్రకం పనలు, సునామీలు, అల్లకల్లోలాలు, అరాచ కాలు చోటు చేసుకుంటాయి. వర్షాలు కుండ పోతగా కురిసినా సకాలంలో కురవు గనక ఫలితం ఉండదు' అని దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారి కొన్ని హదీసుల ద్వారా రూఢీ అవుతుంది. అంటే – వీటన్నింటికీ కారణం మనిషి; అతని ప్రవర్తనే. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది:

"ప్రజలు చేజేతులా చేసుకున్న (పాప కార్యాల మూలంగానే భూమిలోనూ, సముద్రంలోనూ కల్లోలం వ్యాపించింది". (రూమ్: 41)

నిజమేమిటంటే– ప్రపంచంలో మనపై ఏ కడగండ్లు వచ్చిపడినా అవన్నీ మన స్వయం కృతాపరాధ పలితమే. మరి చూడబోతే దేవుడు ఎంతో ఉదాత్తుడు. చాలా మటుకు మన పాపాలను, పొరపాట్లను ఆయన మన్నించి వదిలి పెట్టేస్తుంటాడు. ఇక ఏం చేయాలంటారా? దీనికి భిన్నంగా మన కుటుంబ, సామాజిక వ్యవస్థను దైవభీతి ఆధా రంగా ఏర్పరచుకోవాలి. చేసిన నిర్వాకానికి దైవ సన్నిధిలో మోకరిల్లి కన్నీరు మున్నీర వ్వాలి. క్షమాభిక్షకై ఆయన్ను వేడుకోవాలి. అప్పుడే శుభశ్రేయాలు ప్రాప్తిస్తాయి. శాంతి సౌరభాలు వ్యాపిస్తాయి.

"అల్లాహ్ గనక ప్రజల అకృత్యాలపై అప్పటికప్పుడు పట్టుకోవడం మొదలు పెడితే ధరణిపై సంచరించే ఏ ప్రాణీ మిగిలి ఉండదు". (ఫాతిర్:45)
"నిజంగా ఆయనైతే (వాటిలోని) చాలా విషయాలను మన్నిస్తూ ఉంటాడు".
(షూరా: 30)

దానవుణ్ణి జయించిన మానవుడు

విశ్వం వెలుగునీడల కలయిక. పెనుగులాడుతుంటాడు మనిషి ఇది తెలియక. అడుగు నేలపై ఆనని యౌవనం అడుసులోకి దిగబడుతుందని గ్రహించక పడతాడు తికమక. నిత్యం దీప్తమని అనుకున్న జీవితం లిప్తలో ఆరిపోతుందని ఎరుగక కకావికలుడవుతాడు మనిషి.
గాండ్రించే అరణ్యాలు, గీపెట్టే సముద్రాలు, తీండ్రించే జలపాతాలు, తిరగబడే ఝంఝూ మారుతాలు, గట్లకు కాట్లు వేసే నదుల బుసబుసలు, గిరుల వేళ్ళను పెళ్ళగించే భూగర్భ రుసరుసలు - విస్మయం చెందాడు మనిషి. ఈ భువనాన అతనో అపరిచితుడు. చేదు చిలికే జీవితంలో స్వాదుతా నిలయాలుంటాయని గానీ, మధువులొలికే మాటబొమ్మల మాటు నాగపణమ్ములుంటాయనిగానీ అప్పటికి అతనికి తెలవదు. జీవితం - తృటిలో అది చేద బావి. తృటిలో అది ఎండమావి. క్షణం నిండి ఉంటుంది, క్షణం ఎండి ఉంటుంది. క్షణంలో అది పెను ఎడారి, కనులు తెరిచిన ఇనుప దారి. జీవితం - అందులో సుఖదుఃఖాలు సమపాళ్ళలో ఉంటాయి. ఈ జీవిత సత్యాన్ని గ్రహించటానికి మనిషికి చాలా సమయమే పట్టింది.

ఇది తెలిసిన మరుక్షణం –

గుహను గుడిసెగా మార్చుకున్నాడు. ఇటుకే కండగా, ఇనుమే అండగా చేసుకొని ఇల్లు కట్టుకున్నాడు. ఈటెల్లాంటి చేతులతో ఏటిని రెండుగా చీల్చాడు. పడవల అరి కాళ్ళతో కడలి అంచుపైన నడిచాడు. సూదిలో దారం లా చొరబడ్డాడు గిరుల గుండెల్లో. సెగ విసిరిన రాపిడిలో రాలే నిప్పును చిలికించాడు. బిగుసుకు పడి ఉన్న నేలను చిగుళ్ళ నోళ్ళతో పలికించాడు. అడవిలో పూసే అందాలను అంగణంలో నాటించాడు. కోరల మధ్య అదిరే జీవాలను ఊరి ఒడిలో పెంచుకున్నాడు.

ఉక్కును ఉప్పులా కరగబోసి, ఇనుమును జనుములా సాగదీసి, అహర్నిశలు పరిశ్ర మించి ప్రకృతిలోని చలనశీలానికి ప్రతీకగా, జగతిలో భ్రమణానికి ప్రతి రూపంగా ఎదిగాడు మనిషి. తన తనువులో ఉన్నది ఆ భువనమే. తన శ్వాసలో ఉన్నది ఆ పవనమే. తన రుధిరంలో ఉన్నది ఆ ప్రవాహమే. తన కళ్ళల్లో ఉన్నది ఆ ప్రసారమే. తన శిరసులో ఉన్నది ఆ చలనమే. ఈ పంచ భూతాల తళుకుతో, ఈ జ్ఞానేంద్రియాల వెలుగుతో మింట (ఆకాశాన) మొలచిన మిసిమిని ఇంట నిలిపాడు దివ్వెలా. ఆ కాంతిని లోకానికందించాడు. నాకాన్ని నేల కు దించాడు. సముద్ర గర్భంలో చదరంగం ఆడాడు. ఆమెరికాలో కూర్చొని ఆంధ్ర ప్రదేశ్ లో కన్పించాడు. ఏమూలనో 'హెలో'యని విశ్వం సాంతం విన్పించాడు.

చిరకాలం మేధాసాగర మథనం చేసి మనిషి సాధించిన విషయాలు అగణ్యం. పాన్పులోంచి కదలకుండా ప్రపంచాన్ని చుట్టి వచ్చాడు. చేతికి తడి అంటకుండా చిత్రంగా భోంచేశాడు. కాలికి మన్నంట కుండా కాబా గృహం దర్శించాడు. వీటన్నింటికీ ప్రేరణగా నిలిచింది మెదడు+మనస్సు.అయితే ఇన్ని సాధించగలిగిన మనిషి తన ఆ చిట్టి మనస్సును అదుపు చేయ లేకపోతున్నాడు. సమస్తాన్ని గెలిచి వచ్చిన ఈ మనిషి తన మనస్సులోని తమస్సును గెలవ లేకపోతున్నాడు. ఎంత విచారకరం! ఆ మనసుతో మనిషి సాగించిన సంబాషణ ఇది –

మనిషి: మనసు నను లాలించే ఆత్మసఖి. మనసు నన్నూగించే అపర శిఖి. మనసే నా సారథి. మనసే నా వారిధి. మనసే నా వారధి.

మనసు: ఆ గొంతుక ఎవరిదీ? అటునున్నది ఎవరదీ? ఒహోహో మనిషి! దీపశిఖవు కాదు సుమా వొత్తి నుసి. నేను నీ వారిధినా? నేను నీకు వారధినా? రథసారథినా... సఖినా.. ..శిఖినా...ఔనొక మాదిరిగా సఖినే, శిఖినే, వారిధినే, వారధినే. రథసారథినే.

నాటి – ఆది కాలం నాటి మాట; నీ లోపల దైవ అవిధేయత మంచుగడ్డై పేరిన నాడు, నీలోని చైతన్యం జడీభవించిన నాడు, దైవ శిక్షకు నీవు నిలువునా కంపించి పోయి వడ వణికిన నాడు, జ్వలనధాతువునై నీలో పశ్చాత్తాపాగ్నిని రగిలించి వేడి కలిగించిన శిఖినే. గాడి తప్పిన నీ మేధను దారి మళ్ళించి దయాభిక్షకు అర్పుణ్ణి చేసిన ప్రియ సఖినే. ప్రభువు ప్రసన్నత మార్గాన నిన్ను నడిపించిన రథసారథినే. నిన్ను వీపుపై మోసిన సారిధినే. నీ ప్రగతికి పూబాటగా నిలిచిన వారధినే.

(అంతలో తమస్సు నడుస్తున్న చప్పుడు భయంకరంగా విన్పిస్తుంది).

మనిషి: అబ్బా! దారుణ ధ్వని. పాల కడలిలో హాలహలం అలజడి. భరించలేకున్నాను. కర్ణ పుటాలు వక్కలవుతున్నాయి. మనసులోని మధువు ఆవిరైపోతున్నది. హృదయ దీపం ఆరి పోతున్నది. అయ్యో! కాటుక కొండ కదలి నట్టు. కర్రి మబ్బులు క్రమ్మినట్టు. ఆ భయం కర రూపాన్ని చూడలేను. అమ్మయ్యో! ఆ ఉక్కు పాదాలు నాదిక్కే కదులుతున్నాయి. ఆ కబంద హస్తాలు నావైపే వస్తున్నాయి. ఇప్పుడేం చేయను!

తమస్సు: స్వర్గంలో హాయిగా విహరించ నిన్ను దైవ అభిశాపానికి, కోపానికి గురి చేసిన మసిని నేనే. నేనంటే నీకెందుకంత భయం? అప్పుడే నా శక్తిని మరచిపోయావా?
మనిషీ! దోర్బలం ఉన్న దుర్బలుడవు నీవు. మట్టి సారంతో సృజంచబడిన సామాన్యుడవు నీవు. నీవా సృష్టి శ్రేష్ఠుడవు? నీకా నన్ను సాష్టాంగపడమని దైవం చెప్పినది?

మానవత్వ హరణం నాకెంతో ప్రియం. మాయలు, మోసాలు, మోహాలు నా రక్త సంబంధీకులు. నగ్నత్వం నా పురోగతికి నిలువుటద్దం. పాప సంస్కృతి నివృత్తి నా ప్రవృత్తి.

మనిషిని 'మనీ+షి'కి బానిసగా మార్చిన దుశ్శక్తిని నేనే. నేను సైగ చేస్తే లోకం లౌక్యం కోల్పోయి నన్నే అనుసరిస్తుంది. నేను మత్తు జల్లితే లోకులు చిత్తయిపోతారు. నన్నెదిరించే నరులను సున్నంలా చిదిమి వేస్తాను. నాకు ఎదురయ్యే మానవులను ఆకులా నలిపివేస్తాను. మానవత్వాన్ని మంట గలుపుతాను. దానవాత్వానికి అజ్యం పోస్తాను. వీర మానవుడు నా తాండవానికి రుగ్మాత్ముడు కావాలి. ప్రపంచం నా ఘట్టనకు శకలాలై పోవాలి. ఇదిగో కదిలాను నేను! ఇదిగో కదిసాను నేను!

(తమస్సు కదలిక భయంకర ధ్వని విన్పిస్తుంది. క్రమంగా ఆ ధ్వని సన్నగిల్లి పోతుంది. ఇంపైన ఓ స్వరం విన్పిస్తుంది).

మనసు: మెరుపు ఉరిమితే ఉలిక్కిపడి అరిచే వాడవు. చంద్రసూర్య గ్రహణాలను చూసి వాటిని పాము మింగేసిందని భయకంపితుడయ్యేవాడవు. నీవు పంచ భూతాలను దేవుళ్ళగా, దెయ్యాలుగా పూజించావు. చెట్టు, రాయి, రప్పలను మ్రొక్కావు. గత స్థితి నెమరు వేసుకో, కళ్ళ పొరలు తీసి వేసుకో. సమస్యలతో సతమతమవుతున్నప్పుడు నిన్ను మార్గ నిర్దేశం చేసింది నేనే. నిజ ఆరాధ్యుడు ఒక్కడే నని సృష్టి నిదర్శనాలను చూపించి చెప్పాను. ఒర్థి మనిషివైన నిన్ను మహా మనీషిగా మలిచాను.

మనిషి: పంచ ప్రాణాలు అరచేతలో ఉన్నవి. కను మూసి తెరిచే లోపుగా ఉక్కు హస్తాల్లో నలిగిపోతున్నాను. నన్ను కాపాడే తోటమాలీ! నా శ్రేయం కోరే వనమాలీ! ఇప్పుడు నేనేం చేయాలో చెప్పు!!

మనసు: భయపడకు సుమా, కలత చెందకు. నీ వెన్నంటి నేనుంటాను. తమస్సు వేస్తున్న వెర్రి వేషాల్ని సాంతం గమనిస్తున్నాను.

మనిషి: పాలు పోసి పెంచుకున్న పాపమై పోయిందే తమస్సు. నానాటికీ నా లోపల దానవత ముదురుతుంది. ప్రతి క్షణం నా లోపల పైశాచికం ప్రబలుతుంది.

(అంతలో మళ్ళీ తమస్సు పానకంలో పుడకలా దూరుతుంది).

తమస్సు: భీకర డమరు ఘోషణ ముందు దొమ్మరి డోలు పోలిక ఉంది నీ సంభాషణ. నేను మాత్రం యథావిధిగా మోసగిస్తూనే ఉంటాను. కాకోలాన్ని కబళించి మనిషి కంటి మీద కునుకు లేకుండా చేస్తాను. విష ధారలను అతని జీవితంలో ప్రాకించి అతని హృదిని పాషాణంలా మార్చివేస్తాను. జలసిని జల పాతంలా దూకించి, జులుంతో జన జీవనాన్ని అస్తవ్యస్తం చేసేస్తాను. మానవత్వ మందారాల పూదోటలో మారణాయుధాల ఫ్యాక్టరీలు తెరుస్తాను. నా ఉక్కు పాదాల క్రింద సమస్తాన్ని నశ్యంలా నలిపేస్తాను.

(తమస్సు ఐశ్వర్యంగా అరచి, భీకరంగా కేక పెట్టి వెళ్ళిపోతుంది).

మనిషి: నా కరుణ కలువను నలిపేశాడు నిశాటుడు. నా అంతరాత్మ ఘోషను నులిపేశాడు కిరాతకుడు. నా దైవానికి నన్ను దూరం చేశాడు దుర్మార్గుడు. అయ్యో నా మతి మండ! అయ్యో తమస్సే! పాలు పోసిన జాలి గుండెను హాలహలంతో నింపేస్తావా?!

మనసు: గడిచిపోయిన దానికై తపించెదవేల. ఎడదనే కన్నీళ్ళ మడుగు చేసెదవేల. విలపించీ ఫలమేమిమి మానవా! వెలుగు బాట ముందుంది కానవా!! తమస్సు ఒక మదపు టేనుగైతే నీవు మావటీడవు కావాలి. తమస్సు ఒక సుడిగుండం అయిపోతే నీవొక వారధియై నిలవాలి. పుణ్యఫలాలను పిండి అమృతం ఒలికించాలి. కరుణ రసాల్ని పండించి ప్రేమ పూలు పూయించాలి. ఖుర్‌ఆన్‌లోని ఆదేశాలు ఆలంబం కావాలి. అంతిమ ప్రవక్త (స) ఆదర్శం ప్రాణంకన్నా ప్రియమవ్వాలి.

మనిషీ! నువ్వు తమస్సును గెలిస్తే, కోరిలకు కళ్లెం వేస్తే అప్పుడు తమస్సు ఉండదు. నీ హృది ఉషస్సు కాంతులతో తేజోవంతం అవుతుంది. అవును; ఖుర్‌ఆన్ ఏమంటున్నదో శ్రద్ధగా విను!

"నిశ్చయంగా అల్లాహ్ భీతిపరులు (ముత్తఖీన్) తమకు ఎప్పుడైనా షైతాన్ తరఫు నుంచి చెడు ఆలోచనలు తట్టినప్పుడు వారు అల్లాహ్ (యొక్క ఔన్నత్య) స్మరణలో నిమగ్నులైపోతారు. దాంతో వెంటనే వారికి కనువిప్పు కలుగుతుంది". (ఆరాఫ్: 201)

చూడు అల్లాహ్ ఏమంటున్నాడో!

"నా దగ్గరకు చేరుకోవడానికి ఇదే రుజుమార్గం. (ఈ మార్గంలో నడిచే) నా (ప్రియ) దాసులపై నీ పెత్తనం చెల్లదు. నీ అధికారం నిన్ను అనుసరించే భ్రష్టుల మీదనే చెల్లుతుంది. వారందరికి నంకమే గతి. ఇది మా వాగ్దానం". (హిజ్ర్: 41-43)

గమనించు షైతాన్ ఎంత నిస్సహాయుడో!

"నీ గౌరవ ప్రతిష్టల సాక్షి! నేను అందరిని దారి తప్పిస్తూ ఉంటాను. నీతిమంతులైన నీ దాసులపై నా పెత్తనం చెల్లదు".

(సాద్: 82, 83)

మనిషి: (ధైర్యం తెచ్చుకుని) అహో! క్షుద్ర శక్తీ! కాచుకో నా గమన ధాటి. మానవుడు మేల్కొన్నాడు. తిరగబడ్డాడు, గెలిచాడు. దానవుడు తోకముడిచి పారిపోయాడు. మానవత్వం ఇంట నిలిచింది. మింటనున్న మాధవుడు దీవించాడు. హృదయలోకంలో శాంతి, కాంతి, క్రాంతి వెల్లి విరిసింది. అదుగో! దూరాన దైవవాణి కమ్మని స్వరం విన్పిస్తున్నది:

"మా ప్రభువు అల్లాహ్ మాత్రమే అని పలికి, దానిపై స్థిరంగా ఉన్నవారి వద్దకు దైవ దూతలు దిగివచ్చి ఇలా అంటూ ఉంటారు). 'మీరు భయపడకండి, కలత చెందకండి. మీకు వాగ్దానం చేయబడిన స్వర్గలోకపు సువార్తను అందుకోండి".

(హామీమ్ అస్సజ్‌దా: 30)



మౌలానా హబీబుర్రహ్మాన్ జామయీ

సృష్టిలో దేవుని నిదర్శనాలు

దైవం గురించి సాధారణంగా రకరకాల నమ్మకాలు ప్రజల్లో ఉన్నట్లు మనం గమనిస్తాం. కొందరు దేవుడు ఉన్నాడనీ, కొందరు లేడని అంటారు. దేవుడు ఉన్నాడనీ నమ్మేవారిలో కూడా కొందరు దేవుడు మానవరూపంలో అవతరిస్తాడనీ, మరికొందరు దేవునికి సంతానం ఉందనీ ఆయనకు సహాయపడేవారు ఉన్నారని తలుస్తున్నారు. దేవుడు లేడని వాదించే నాస్తికులు ఈ సృష్టి వెనుక ఏ శక్తి ప్రమేయమూ లేదనీ, ప్రతీదీ దానంతటగా అదే జరిగిపోతూందని భావిస్తున్నారు.

యదార్థం ఏమిటంటే ఈ భూమి, ఆకాశం, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, పర్వతాలు, సముద్రాలు, రాత్రిపగలు మొదలగు అండ పిండ బ్రహ్మాండాల్ని చూస్తే వాటిని సృష్టించిన ఒక కర్త ఉన్నాడనీ, ఆయనే సర్వశక్తిమంతుడనీ, ఆయనకే సర్వాధికారాలు ఉన్నాయని మనం నమ్మక తప్పదు.



తల్లి గర్భంలో కటిక చీకట్లో అండాన్ని పిండంగా మార్చిందెవరు? జానెడు గర్భాన్ని జగమంతా చేసిందెవరు? అతల, వితల, సుతల, రసాతల, తలాతల,పాతాల లోకాలను, సకల చరాచర సృష్టిని సృష్టించిందెవరు?ఇవన్నీ వాటంతట అవే అయిపోయాయా?



ఖలీఫ హారూన్ రషీద్ దేవుడున్నాడనీ ఆధారమేమిటని ఇమామ్ మాలిక్(ర)తో ప్రశ్నించగా ఆయన “వేర్వేరు భాషలు, స్వరాలు, రకరకాలైన శబ్దాలు ఇవన్నీ అల్లాహ్ అస్తిత్వాన్ని నిరూపించటం లేదా? అని సమాధానమిచ్చారు.

ఇమామ్ షాఫయి (ర) గారు ఇలా అన్నారు: మల్బరి ఆకుని చూడండి! ఆకు రుచి రంగు మాత్రం ఒక్కటే. దాన్ని పట్టు పురుగు తింటే పట్టు వస్తుంది. తేనెటీగ తింటే తేనె తయారవుతుంది. మేక తింటే పాలు వస్తుంది. అదే ఆకుని జింక తింటే ముష్క్ (కస్తూరి) తయారవుతుంది. ఒకే ఆకులో ఇన్ని రకాల నైపుణ్యం ఎవరిది?.



ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్(ర) ఇలా అన్నారు: “ఒక బలమైన కోట ఉంది. దానికి వాకిలి, రంధ్రం ఏమీ లేదు, బయట నుంచి వెండిలా మెరుస్తున్నది. లోపల్నుంచి బంగారం పూత పూయబడి ఉంది. గాలి వచ్చీపోయే అవకాశమూ లేదు. అకస్మాత్తుగా గోడ పగులుతుంది, అందులో నుంచి బుల్లి ప్రాణి బయటికి వస్తుంది. దానికి కళ్ళు, ముక్కు, చెవులు, నోరు, కడుపు, వీపు, రెక్కలు మరియు కాళ్ళు కూడా ఉంటాయి. అదే కోడి పిల్ల. ఇదంతా ఎలా జరిగింది? దీని వెనుక ఉన్న మహత్తరమైన శక్తి ఏమిటి?



ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: “(ఓ సర్వలోక పరిపాలకా!) నువ్వే రాత్రిని పగటిలోనికి ప్రవేశింప జేస్తావు, పగటిని రాత్రిలోనికి తీసుకెళతావు, నువ్వే నిర్జీవమైన వాటి నుంచి జీవమున్న వాటిని తీస్తున్నావు, మరి నువ్వే జీవమున్నవాటి నుంచి నిర్జీవమైన వాటిని వెలికితీస్తున్నావు. ఇంకా నీవు కోరినవారికి లెక్కలేనంత ఉపాధిని ఇస్తావు”. (ఆలి ఇమ్రాన్:27)

“త్వరలోనే మేము వారికి మా సూచనలను జగతిలోనూ చూపిస్తాము, స్వయంగా వారి (ఉనికి)లోనూ చూపిస్తాము, తుదకు సత్యమిదే అనే విషయం వారికి తేటతెల్లమవుతుంది. ఏమిటి నీ ప్రభువు ప్రతిదానికీ సాక్షిగా ఉన్నాడనీ విషయం చాలదా?

(హామీమ్ సజ్దా:53)

ఉప్పు చేదు గల సముద్రం లో మధురమైన నీళ్ళు

సముద్రాలను పరిశీలిస్తే ఎన్నో నదులు, కాలువలు ప్రవహించి సముద్రంలో కలుస్తాయి, ఈ ప్రపంచంలో కొన్ని చోట్ల రెండు సముద్రాలు కలగలసి ఉన్నప్పటికీ ఒక సముద్రంలో నీరు తియ్యగా ఉంటే మరో సముద్రంలోని నీరు ఉప్పుగా

ఉంటాయి. ఒక పళ్ళెంలో ఉప్పుగా ఉన్న నీటిని, తియ్యగా ఉన్న నీటిని వేసి కలిపి నట్లయితే ఉప్పుగా ఉన్న నీరు మరియు తియ్యగా ఉన్న నీరు విడిగా ఉండజాలదు. కానీ తియ్యని సముద్రం యొక్క తియ్యదనపు ప్రభావం ఏమాత్రం ఉప్పుగా ఉన్న సముద్రంపై పడకపోవడం దేన్ని సూచిస్తున్నది? ఈ అద్భుత వ్యవస్థ సంస్థాపకుడు ఎవరు?



ఖుర్‌ఆన్ యొక్క ఈ వాక్యాన్ని పరిశీలించండి: "రెండు సముద్రాలను – పరస్పరం కలిపి ఉంచినవాడు ఆయనే (అల్లాహ్‌యే). వాటిలో ఒకటి తియ్యనిది, రుచికరమైనది. మరొకటి ఉప్పుగా చేదుగా ఉంది. ఆ రెండింటి మధ్య ఒక తెర (అడ్డుగోడగా) ఉంది. అది వాటిని వేరుగా ఉంచుతుంది.

(అల్ ఫుర్ఖాన్:53)

వర్షపు నీళ్ళు

మనం త్రాగే నీళ్ల గురించి ఎప్పుడైనా ఆలోచించామా? మేఘాలు ఎలా తయారవుతాయి? అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు "పోనీ మీరు త్రాగే మంచి నీరు గురించి ఎన్నడయినా ఆలోచించారా? దాన్ని మేఘాల నుంచి మీరు కురిపిస్తున్నారా? లేక దానిని కురిపించేది మేమా? మేమే గనక తలచుకుంటే దానిని చేదు నీరుగా మార్చేయగలం. మరలాంటప్పుడు మీరు కృతజ్ఞులుగా ఎందుకు మసలుకోరు?

(అల్‌వాఖియహ్:68-70)



సూర్యచంద్రులు

ముహమ్మద్ ఇస్‌హాఖ్ సిద్దీఖీ తన పుస్తకం "ఖుద్రత్ కె భేద్"లో ఇలా వివరించారు: "చంద్రుడు భూమికి అతి సమీపములో ఉన్న గ్రహము. అది భూమి నుంచి రెండు లక్షల నలభై వేల మైళ్ళ దూరంలో ఉంది. మరియు సూర్యుడు భూమి నుంచి తొమ్మిది కోట్ల ముప్ఫై లక్షల మైళ్ళ ఎత్తులో ఉన్నాడు. అక్కడి వరకు రాకెట్‌లో ప్రయాణిస్తే ఏడు సంవత్సరాలు పడుతుంది. దాని వైశాల్యం 13 లక్షల భూములకు సమానం". అలాంటి సూర్యచంద్రుల్ని నియంత్రణలో పెట్టింది ఎవరు? ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది:

"సూర్య చంద్రులను నియంత్రణలో ఉంచినది అల్లాహ్‌యే, ప్రతి ఒక్కటీ నిర్ధారిత సమయంలో తిరుగుతోంది.

(అర్రాద్:2)



ఇంకా ఇలా సెలవిచ్చాడు: "ఏమిటీ, అల్లాహ్ భూమండలంలో ఉన్న సమస్తాన్నీ ఆయన ఆదేశానుసారమే సముద్రంలో నడిచే ఓడలను మీకు వశపరచటాన్ని మీరు చూడటం లేదా? తన అనుజ్ఞ కానంత వరకూ భూమిపై విరుచుకుపడకుండా ఉండేలా ఆయనే ఆకాశాన్ని నిలిపి ఉంచాడు. నిశ్చయంగా అల్లాహ్ మనుషుల పై దయార్ద్రత కలవాడు. జాలి చూపే వాడు. (అల్ అహ్‌జాబ్:65)

విత్తనం

నేలలో విత్తనం నాటినప్పుడు అందులో ఏమీ లేదు. కొన్ని రోజుల తరువాత మొక్కగా రూపొందుతుంది. ఆ తరువాత ఆకులుగల పెద్ద వృక్షంగా రూపొందుతుంది. దానికి తియ్యనిపండ్లు కాస్తాయి. అయితే ఆ తియ్యదనం నేలలోనూ లేదు, నాటబడిన విత్తనంలోనూ లేదు. మరి ఆ తియ్యదనం ఎక్కడ నుంచి వచ్చింది? అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

"సరే! మీరు నాటే వస్తువును (విత్తనాన్ని) గురించి ఎప్పుడైనా ఆలోచించారా?



ఏమిటి, దాన్ని మీరు పండిస్తున్నారా? లేక దానిని పండించేది మేమా? మేమే గనక తలచుకుంటే దానిని పొట్టుపొట్టుగా చేసేయగలము, మరి మీరు ఆశ్చర్యంతో లబో దిబో మంటూ అసలుకే నష్టపోయామే! అంతేకాదు మేము దీనికి నోచుకోకుండా పోయాము అని వాపోతారు.

(అల్‌వాఖియహ్:63-67)

యదార్థం ఏమిటంటే మనిషి పొలం దున్నగలడు. విత్తనం నాటగలడు, ఎరువు వేసి నీరు సరఫరా చేయగలడు, కాని పంట పండించే శక్తి అల్లాహ్‌కు మాత్రమే ఉంది.

మనిషి ఎంత గొప్పవాడైనా ఎంత శక్తివంతుడైనా, ఎంత ప్రతిభావంతుడైనా ఒకే ఒక ఈగను సయితం సృష్టించలేడు సృష్టించడం ఏమిటి, ఈగ అతన్నుంచి ఏదైనా వస్తువును ఎగరేసుకుపోతే అతను దాన్నుండి ఆ వస్తువును విడిపించుకోలేడు కూడా. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:



"ఓ ప్రజలారా! ఒక ఉపమానం చెప్పబడుతోంది; శ్రద్ధగా వినండి. అల్లాహ్‌ను వదలి మీరు ఎవరెవరినయితే మొరపెట్టుకుంటున్నారో వారంతా ఏకమైనా-ఒక్క ఈగను కూడా సృష్టించలేరు. పైగా ఈగ వారి నుంచి ఏదైనా వస్తువును ఎగరేసుకుపోతే వారు దాన్ని కూడా దాని నుంచి విడిపించుకోలేరు.అర్థించేవాడూ, అర్థించబడేవాడూ – ఇరువురూ బలహీనులే.

(అల్‌హజ్;73)

(ఇంకా ఉంది)

సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ
abdussalamsyed@ymail.com

నేను ఇబ్రాహీమ్ ప్రార్థనా ఫలాన్ని

ఈసా సువార్త రూపాన్ని

గత సంచికలో మనం హాజ్రత్ హాజిరా (అ), హాజ్రత్ ఇస్మాయీల్ (అ) అరేబియా వచ్చి స్థిరపడ్డారు అన్న విషయాన్ని కూలంకషంగా తెలుసుకున్నాము. ఇక హాజ్రత్ ఇబ్రాహీమ్ (అ) తన కుమారుల్లో బలి ఇవ్వబోయింది ఎవర్ని? ఇస్సాకునా? ఇస్మాయీల్నా? అన్న విషయాన్ని తెలుసుకుందాం!

"అబ్రాహాము బెయేర్షెబాలో ఒక పిచుల వృక్షము నాటి అక్కడ నిత్య దేవుడైన యెహోవా పేరిట ప్రార్థన చేసేను".

(ఆది కాండము – 21: 33)

"అబ్రాహాము బెయేర్షెబాలో నివసించెను".

(ఆదికాండము– 22: 19)

శారా జీవించిన కాలము, అనగా శారా బ్రదికిన యేండ్లు నూట ఇరవది యేడు. శారా కనాను దేశమందలి హెబ్రోనను కిర్యతర్బాలో మృతిబొందెను; అప్పుడు అబ్రాహాము శారా నిమిత్తము అంగలార్చుటకును ఆమెను గూర్చి ఏడ్చుటకును వచ్చెను".

(ఆదికాండము: 23: 1,2)

పై మూడు వచనాల్ని బట్టి కాబా గృహ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) బెయేర్షిబాలోనే స్థిరపడ్డారని విదితమవు తుంది. అలాగే హాజ్రత్ హాజిరా నివాస స్థలం కనాను దేశం అని, అమె మరణించినప్పుడు ఇబ్రాహీమ్ (అ) బెయేర్షెబా నుండి వచ్చారని కూడా తెలుస్తుంది. అసలు విషయానికొస్తే దేవుడు బలి ఆదేశం ఇబ్రాహీమ్ (అ) బెయేర్షెబాలో ఉండగా ఇచ్చాడు. బెయేర్షెబాలో ఉన్నది హాజ్రత్ హాజిరా (అ) మరియు ఇస్మాయీల్ (అ). అయితే మోరియా (నేటి మర్వా లోయ)కు తీసుకెళ్ళి బలివ్వమని ఇచ్చిన ఆదేశం ఇస్మాయీల్‌కు వర్తిస్తుందా? ఇస్హాకునకు వర్తిస్తుందా?

ఈ ఆజ్ఞ వచ్చినప్పుడు పూర్వపరాల వెలుగులో ఇస్హాకు పుట్టనే లేదు. ఎందు కంటే; ఇస్మాయేలు పుట్టినప్పుడు అబ్రాహాముకు 86 ఏండ్లు. ఇస్సాకు పుట్టినప్పుడు అబ్రాహాముకు 100 ఏండ్లు. (ఆదికాండము– 16:16– 21:6) ఒకవేళ పుట్టి ఉన్నా తల్లి సారాతో కనాను దేశంలో ఉండాలి కదా! కనాను దేశంలో ఉన్నా తను జేష్ఠ కుమారుడు ఎలా కాగలడు? (దీని గురించి మనం గత సంచికలో చర్చించుకున్నాము. ఏ విధంగా 16 ఏండ్ల యువకుణ్ణి పాలు త్రాగే బాలుడిగా మార్చేశారో తెలుసుకున్నాము.) అంటే ఇబ్రాహీమ్ (అ) తన జేష్ఠ కుమారుడు ఇస్మాయీల్‌తో బెయేర్షెబాలో ఉన్నారు అంతే తప్ప ఇస్సాకుతో కాదు.

ఆదికాండము– 22: 2, 12, 16 వాక్యాలలో 'నీకు ఒక్కడైయున్న నీ కుమారుని' అని పదే పదే చెప్పబడినా 'అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా...' అన్న అదనపు అనవసర వివరణను జొప్పించి సత్యాన్ని వక్రీకరించేందుకు ప్రయత్నించారు. అలాగే (ఆదికాండము –21: 12) చూపించి ఇస్సాకే ఇబ్రాహీమ్ సంతానం అని, దాసి పుత్రుడు సంతానం కాజాలడని చేసే వాదన సయితం పస లేనిది. (ఇస్మాయీల్ దాసి సంతానమా? కాదా? అన్న వివరణ తర్వాత రానున్నది.) మరి దేవుడు ఇబ్రాహీమ్ సంతానాన్ని కేవలం ఇస్సాకు ద్వారానే కాకుండా ఇస్మాయీల్ (అ) ద్వారా సయితం అభివృద్ధి పరుస్తానని చెప్పడం కూడా ఇస్మాయీల్ (అ)ను జేష్ఠ కుమారుని స్థానంలోనే నిలబెడుతుంది. అదే విధంగా దేవుడు ఇస్మాయీల్‌ను పదే పదే ఆశీర్వదించినట్లు ఇస్సాకును ఒక్కసారి మాత్రమే దీవించినట్లు బైబిలు ద్వారా మనకు తెలుస్తుంది.

మరలాంటి శ్రేష్టుడిని అడవి గాడిద అని చెప్పడం ఎంత వరకు సబబు? దీనికి హిబ్రూ మూలం **"పారా"** అని ఉంది. దీనికర్థం ఫలవంతమైనది, విజయవంతమైనది. అంతటి గొప్ప పదాన్ని ఇంత దారుణంగా అనువాదం చేయడం దేన్ని సూచిస్తుందో ఆలోచించండి!

తండ్రికి తగ్గ తనయుడు ఇస్మాయీల్ (అ)

ఖుర్బానీ అయినా, త్యాగమైనా, ఇస్లాం అయినా – ఇవన్నీ పర్యాయపదాలు. ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) గారికి కల రూపంలో జిబహ్ ఆదేశం అందిననప్పుడు ఆయన అణువణువూ దైవ ప్రేమతో నిండి ఉంది. దైవాజ్ఞను శిరసావహించడంలో తన తరఫున ఎలాంటి సంకోచం ఉండకూడద్న సదుద్దేశ్యంతో తూచా తప్పకుండా ఆ కలకు క్రియాత్మక రూపం ఇవ్వాలని సంకల్పించుకున్నారు. ఈ పరీక్షలో దైవ సన్నిధిలో పూర్తిగా ఉత్తీర్ణత పొందాలన్నదే ఆయన అభిమతం. కుమారుడిని బలి ఇచ్చే బదులు అతన్ని కాబా గృహ సేవలకు కోసం అంకితం చేస్తే సరిపోతుందని ఆంతర్యంలో జనించే మోసపూరిత ప్రేరణల నుండి సురక్షితంగా ఉండాలనుకున్నారు.

హాజ్రత్ ఇబ్రాహీమ్ (అ)కి ఇటు తన మనో స్థయిర్యంపై, అటు త్యాగశీలునిపై పూర్తి విశ్వాసం ఉంది. మనుజుడే అయినా అతని మనో గతాన్ని కూడా తెలుసుకోవాలనిపించింది. మెడపై కత్తి పెట్టినప్పుడు అతని మానసిక పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆలోచన వచ్చింది. ఆ మాటే అడిగేశారు:

"ఒరేయ్ ముద్దులకన్నా! నేను నిన్ను జిబహ్ చేస్తున్నట్లు కలగన్నానురా! మరి నువ్వేమంటావురా!"(సాఫ్ఫాత్: 102)

ఆ నూనూగు మీసాల కుర్రాడు కూడా ఏమన్నాడో చూండి–

"నాన్నా! మీకు ఆజ్ఞాపించబడిన దానిని నిస్సంకోచంగా నిర్వర్తించండి. దైవ చిత్తమయితే (ఇన్షాఅల్లాహ్) మీరు నన్ను సహనశీలిగా పొందుతారు".

(సాఫ్ఫాత్ – 102)

ఒకవైపు 90 ఏళ్ళ వయో వృద్ధుడు! మరో వైపు ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న ఆశా దీపం! తాను కన్న కలల పంట! మానవాళి మార్గదర్శకత్వం కోసం ఒక్కగానొక్క నలుసునైనా ప్రసాదించమని దీనంగా ప్రార్థించగా, దేవుడిచ్చి వర ప్రసాదం! ఇబ్రాహీమ్ (అ)కి లోకంలో ఆ బాలునికన్నా ఎక్కువ ప్రియతముడు వేరెవరూ లేరు. కాని ఇప్పుడు ఆ గారాల సుతుణ్ణే బలి ఇవ్వటానికి కత్తి పట్టుకున్న ఆ పండు ముదు సలి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి! మరో వంక అస్తమించటానికి తయారుగా ఉన్న ఆ ఉదయభానుని పరిస్థిత కూడా నెమరువేసుకోదగినదే. చిన్న నాటి నుండి నేటి వరకూ ఏ తండ్రి వాత్సల్యభరితమైన ఆలనాపాలనలో తాను పెరిగి పెద్దయ్యాడో ఆ తండ్రి చేతుల మీదుగా తాను జిబహ్ కాబోతున్నాడు. దైవ దూతలు, విశ్వమండలంలోని మానవాతీత శక్తులు, ఆకాశంలోని మేఘాలు ఈ అద్వితీయ దృశ్యాన్ని తదేకంగా తిలకిస్తున్నాయి. చివరకు ఆ కలకు క్రియాత్మక రూపం ఇచ్చే ఘడియ రానే వచ్చింది. ఒక వైపు ప్రవక్త ఇబ్రాహీమ్ ముద్దుల కొడుకును జిబహ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరో వైపు ఇస్మాయీల్ (అ) తనంతట తానుగా సంతోషంగా జిబహ్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు. తండ్రికొడుకుల ఆ నిరుపమాన త్యాగాన్ని అల్లాహ్ మెచ్చుకున్నాడు. పైలోకాల నుంచి ఓ ధ్వని ప్రతిధ్వనించింది:

"ఓ ఇబ్రాహీమ్! నువ్వు నీ కలను నిజం చేసి చూపావు. మేము సజ్జనులకు ఇటు వంట మంచి ఫలితమే ఇస్తాము".

(సాఫ్ఫాత్: 104, 105)

ఆ కీలక ఘడియల్లో తనయుడు చూపిన స్థిర సంకల్పానికి, అపూర్వ త్యాగానికి మంచి ప్రతిఫలం దొరికి తీరవలసిందే కదా! అల్లాహ్ ఇలా అన్నాడు:

"మేము పరిహారంగా ఒక పెద్ద ఖుర్బానీని ఇచ్చాము. ఇంకా భావి తరాల వారిలో అతని సచ్చరిత్రను మిగిల్చి ఉంచాము".

(సాఫ్ఫాత్ – 107, 108)

ఆ ప్రతిఫలమే 'ఖుర్బానీ' రూపంలో ప్రళయం వరకూ ప్రపంచానికి జ్ఞాపకార్థంగా నిలిచిపోయింది. అభిమాన సోదరులారా! నాటి నుండి నేటి వరకు ఈ త్యాగఫలాన్ని కాపాడుకుంటూ వస్తున్నదెవరు? ముస్లింలు కారా? ఈ ఖుర్బానీని విశ్వ జనుల్లోని విశ్వాసులందరూ ఒకచోట చేరి సమర్పించుకుంటున్న ఆ పవిత్ర పట్టణం ఏది? మక్కా పట్టణం కాదా? అవును; ముస్లిం సముదాయంపై ఈ ఖుర్బానీ 'తప్పనిసరి'గా ఖరారు చేయబడింది. అంటే ఖుర్బానీ పశువు రూపంలో మనిషి తన శారీరక, ఆర్థిక విధేయతను, త్యాగనిరతిని నిరూపించుకుంటాడు.

ఇస్మాయీల్ (అ) గారి వివాహం

కాబా శుభం, ఆకర్షణ వల్ల జనులు ఆ పవిత్ర గృహానికి దగ్గరలో నివాసమేర్పచుకో సాగారు. అందిరికన్నా ముందు జుర్హుమ్ తెగ వారు వచ్చి నివసించారు. ఆ తెగలో మిజాజ్ బిన్ అమ్ర్ జుర్హుమీ అనే ఒక ప్రముఖుడుండేవాడు. అతని కూతురును హజ్రత్ స్మాయీల్ (అ) మనువాడారు. ఆమె ద్వారా 12 మంది పిల్లలు పుట్టారు. వారి పేర్లు సయితం తౌరాతులో ఉన్నాయి. వారి ద్వారా అరేబియాలో జనాభా వ్యాపించింది. హజ్రత్ ఇస్మాయీల్ (అ) మరణానంతరం ఆయన కుమారుడు నాబిత్ కాబా గృహ ధర్మకర్త అయ్యాడు. ఆ విధంగా కాబా ధర్మకర్తృత్వ బాధ్యతలు ఇస్మాయీల్ (అ) వంశీయుల నుండి జుర్హుమ్ వంశీయుల పరమయినాయి. కానీ ఆ తర్వాత ఖుజాఅ అనే తెగ కాబాను అక్రమించింది. చాలా కాలం దాకా ఈ వంశీయులలోనే కాబా గృహ బాధ్యతలుండేవి. ఎట్టకేలకు ఖసాబ్ బిన్ కిలాబ్ తన తాతముత్తాతల హక్కును హస్తగతం చేసుకోవడంలో సఫలీకృతుడయ్యాడు.

హజ్ పిలుపు

ఖుర్ఆన్‌లో ఇలా ఉంది:

"మేము ఇబ్రాహీమ్‌కు కాబా గృహ స్థలాన్ని నిర్ధారించినప్పుడు పెట్టిన షరతు ఇది: నాకు బాగస్వామ్యంగా దేనినీ కల్పించకూడదు. నా గృహాన్ని ప్రదక్షిణ చేసేవారి కోసం, నిలబడేవారి కోసం, తల వంచే (రుకూ చేసే)వారి కోసం, సాష్టాంగ పడే (సజ్దా చేసే)వారి కోసం పవిత్రంగా ఉంచాలి. హజ్‌కై ప్రజలలో ప్రకటన గావించు. ప్రజలు నీ వద్దకు అన్ని సుదూర మార్గాల నుంచి కాలి నడకన కూడా వస్తారు. బక్కచిక్కిన ఒంటెలపై కూడా స్వారీ అయి వస్తారు."

(అల్ హజ్: 26,27)

ఆ కాలంలో ఎలాంటి ప్రచార, ప్రకటనా సాధనాలు లేవు. పైగా అదొక నిర్మానుష్యమైన ప్రదేశం. కోసులు నడిచి వెళ్ళినా మనుషుల జాడ ఉండేది కాదు. ఇబ్రాహీమ్ (అ) గొంతెత్తి అరిచినా, ఆ ఘోష పుణ్య క్షేత్రం పరిధి దాటి వెళ్ళదు. కాని గొప్ప మహిమే జరిగింది. ఆ పిలుపే ఓ ప్రభంజనం అయింది. అది ప్రాక్పశ్చిమాలకు ప్రాకింది. ఉత్తర దక్షిణాదుల్ని చుట్టేసింది. నేల నుంచి నింగి వరకూ ప్రతిధ్వనించింది. ప్రళయం వరకూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది.

సోదరులారా! నాటి నుండి నేటి వరకు ఇబ్రాహీమ్ (అ) గారి మాధ్యమంతో దైవం ఇచ్చిన ఆ పిలుపుకి స్పందించి ప్రతి యేటా హజ్ ఉమ్రాల కోసం కొన్ని వేల మైళ్ళ దూరం నుండి ప్రయాణం చేసి వెళుతున్నది ఎవరు? ముస్లింలు కారా? అదే విధంగా ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) గారి సుంతీ (ఒడుగులు) విధానాన్ని నేటికి పాటిస్తున్నదెవరు? ప్రశాంత చిత్తంతో ఆలోచించండి!

ఇక ఇస్మాయీల్ (అ) దాసి కుమారుడా? కాదా? అన్న ఒకే ఒక్క ప్రశ్న మిగిలుంది. సమాధానం కోసం వేచి చూడండి.

(ఇంకా ఉంది)

సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ
abdussalamsyed@ymail.com



విస్పష్ట అర్థానిచ్చే విశిష్ట వచనాలు

"మనసులకు కొన్ని తత్వాలుంటాయి. కొన్ని కాంక్షలుంటాయి. ఒకప్పుడు ఆంతర్యాలు మాటను స్వీకరించటానికి అనుకూలంగా ఉంటాయి. మరొకప్పుడు వాటిలో తిరస్కార ధోరణి చోటు చేసుకుంటుంది. కనుక ప్రజల ఆంతర్యాల తత్వాన్ని బట్టి, అవి అన్ని విధాల అనుకూల స్థితిలో ఉన్నప్పుడు వాటిలో మీ మాటను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించండి. ఎందుకంటే; మనసు ఒత్తిడికి లోనై బలాత్కరించినప్పుడు అది గుడ్డిదయిపోతుంది" అని హజ్రత్ అలీ (ర) గారు పలికిన మాట అక్షరాల పసిడి మూట.

అవును, మనిషి మానసికంగా బాగుండి, మాటను శ్రద్ధగా విని జీర్ణించుకోగల అనుకూల స్థితిలో ఉన్నప్పుడే ఏదయినా విషయాన్ని బోధించాలి. అలాగే ప్రతి భాషలోనూ విభిన్న యాసలు ఉంటాయి. ప్రసంగించే విధానం కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. వాటిని తెలుసుకోవడం వక్తలకు, ధర్మబోధకులకు అత్యవసరం. ఎందుకంటే; మాటలు శ్రోతల హృదయాలను ప్రభావితం చేసి, వాటిని ప్రజలు ఆమలు పరిచేలా ప్రేరేపించడం ఎంతో ముఖ్యం. శ్రోతలను బట్టి భాష, విషయం ఉండాలి. సామాన్యులతో తాత్విక భాషణలు, చర్చలు లేవనెత్తడం, బరువైన పదాలను, సమాసాలను వాడటం నిష్ప్రయోజనమే కాక సందేశాన్ని వైఫల్యం పాలు చేస్తాయి. ఈ విషయంలో మహా ప్రవక్త (స) వారి సంబాషణా శైలిలో మనందరికి గొప్ప ఆదర్శం ఉంది.

ఆయన ఒక్క చిరునవ్వుతో లక్ష్యశిద్ధి దిశగా జనశ్రేణులను ముందుకు నడిపించిన తపస్వీ. ఈ నేలపై పేదల పెన్నిధిగా అవ్యాజానురాగాన్ని కురిపించి, నిరాడంబరతకు నిలువుటద్దమై నిలిచిన కరుణానిధి అయన (స). సత్యనిష్ఠలోని సౌందర్యాన్ని, ధర్మనిరతిలోని సంకల్ప బలాన్ని, దైవ భీతిలోని మహత్యాన్ని మానవాళికి ఎరుకపరచిన ప్రవక్తాగ్రేసరులు ఆయన (స). శాంతి, సమరస, సత్య కేతనాన్ని నేల నాలుగు చెరగులా రెపరెపలాడించి, మిథ్యాభావ పునాదుల్ని సమూలంగా పెళ్లగించిన ధీర శాంతుడు ఆయన (స). తౌహీద్ మహాస్త్రంతో పీఠాధిపతుల పెత్తనాన్ని చరమ గీతి పాడిన క్రాంతి కారుడు ఆయన (స). పీడిత ప్రజల పక్షం వహించి పైశాచిక శక్తుల గుండెల్లో దడ పుట్టించి, బానిసత్వ శృంఖాలాల నుంచి విముక్తి కలిగించిన మహా సేనాని ఆయన (స). 'రహ్మతుల్ లిల్ అలమీన్' అన్న బిరుదుకు వన్నె తెచ్చిన మహా మహితాత్ముడు ఆయన (స). తమస్సును, ప్రజలు తరిమికొట్టి తీరం దాటించిందీ, బహుదైవోపాసన పునాదులను పెళ్ళగించిందీ, కాబా ప్రతిష్ఠాలయం పైకెక్కి 'తౌహీద్' నినాదాన్ని విన్పించిందీ, సర్వత్రా శాంతి సౌరభాలను వెదజల్లిందీ విశ్వనాయకుల వారి మహితోక్తుల మహిమతోనే.

మహీతలం నుండి మఖామె మహ్మూద్ వరకూ విస్తరించి ఉన్న ఆ మహిమాన్విత ప్రవక్త ఔన్నత్యం ఏ కోలమానాలకు అందనిది. సమాజ శ్రేయాన్ని శ్వాసిస్తూ, మానవ సంక్షేమాన్ని ఆశిస్తూ కాలగతిని నిర్దేశించిన నవయుగ వైతాళికుడు ఆయన. మానవ చరిత్ర గమనాన్ని ఆయన మలచింది, మార్చింది శాంతి సమరంతోనే తప్ప బలాత్కారంతో కాదు. కరుణావేశంతోనే తప్ప కాఠిన్య ప్రదర్శనలతో కాదు. అందుకే ఆయన హృదయాల విజేతయ్యారు.

ప్రపంచాన్ని అమితంగా ప్రభావితం చేసిన వంద మంది అగ్రశ్రేణి నాయకుల్లో శిఖారాగ్ర భాగాన ఉన్నవారు ఆయన (స). అవును; ఆకాశానికి సాటి ఆకాశమే. సాగరానికి సరిపోలిక సాగరమే. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారికి సాటి మహా ప్రవక్త ముహమ్మదే(స). **'నీ వంటి మహోన్నత శీల శిఖరాన్ని ఏ తల్లీ కనలేదు, ఏ కన్నూ కానలేదు'** అని కవి హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి అక్షరాంజలి ఆయనకు అతికినట్లు సరిపోతుంది. సత్యం, సమరసం, శాంతి నిండిన ఆయన ప్రబోధనా గీతాలు నిరంతరం విన్పిస్తూనే ఉంటాయి. విశ్వ జనుల్ని అలరిస్తూనే వారిలో కాంతిని, క్రాంతిని, మనశ్శాంతిని నింపుతూనే ఉంటాయి.

ఆయన (స) ఏది చెప్పదలచిన సూటిగా, సుస్పష్టంగా చెప్పేవారు. విస్పష్ట అర్థం గల చిన్న చిన్న వాక్యాలను ఉదాహరించడం ఆయన ప్రత్యేకత. ఆయన (స) చేసే ప్రసంగంగానీ, హితంగానీ ఎంతో విశదంగా, స్పష్టంగా ఉండేది. విన్న ప్రతివాడు ఇట్టే ఆయన మాటను అర్థం చేసుకునేవాడు. మచ్చుకు కొన్ని ఉదాహరణలు గమనించండి!

1) క్రియల్లో వజ్ర సంకల్పంతో చేసే సత్క్రియలు మేలైనవి.
2) అత్యంత హేయమైన అంధత్వం హృదయ అంధత్వం.
3) విద్యలన్నింటిలోకెల్లా ప్రయోజనకరమైన విద్య గొప్పది.
4) క్రింది చేయికన్నా పైచేయి మిన్న.
5) అత్యంత దారుణమైన పశ్చాత్తాపం ప్రళయం నాటిది.
6) అవసరానికి సరిపోయేది తక్కువ మోతాదులో ఉన్నా ఎక్కువగా ఉండి ఏమరుపాటుకి గురి చేసే దానికంటే ఎంతో మేలైనది.
7) ముఖస్తుతి మంచిది కాదు.
8) అన్నింటికన్నా గొప్ప సంపద హృదయ నిరపేక్షత.
9) రాబోయే ప్రతీది అతి సమీపంలోనే ఉంది.
10) యౌవనం ఒక రకమైన ఉన్మాదాన్ని పోలి ఉంటుంది.
11) మంచి వైపు మార్గం చూపే వ్యక్తికి, మంచిని పాటించే వ్యక్తికి లభించినంతటి పుణ్యం లభిస్తుంది.
12) చేసే సత్కర్మ చిన్నదయినా అనునిత్యం చేస్తూ ఉండటం అల్లాహ్‌కు మిక్కిలి ప్రియం.
13) ప్రపంచం విశ్వాసికి చెరసాల వంటిదైతే, అవిశ్వాసికి అదే స్వర్గ ధామం.
14) నీ సోదరునితో, నీ నగుమోము సంభాష కుడా పుణ్యకార్యమే.
15) సంశయానికి లోను చేసే వాటిని విడనాటి సంతృప్తికరమైన వాటిని అవలంబించండి.
16) ఖుర్‌ఆన్ నేర్చుకుని ఇతరులకు నేర్పించేవాడు మీలో ఉత్తముడు.
17) మనో వాంఛల దాస్యం మాని, పరలోక సామగ్రిని కూడబెట్టుకున్నవాడే సిసలైన స్థితప్రజ్ఞుడు.
18) అల్లాహ్‌ను విశ్వసించాను అని త్రికరణ శుద్ధతో ప్రకటించు. దరిమిల ఆ మాటకు కట్టుబడి ఉండు.
19) నిన్ను నిలబెట్టి నిలువునా చీల్చేసినా, నిప్పుల్లో నెట్టి వేంచేసినా షిర్క్ (బహుదావారాధన) చెయ్యకు.
20) జకాత్ (పేదవారికి, అవసరార్థులకు, అనాథలకు, అగత్యపరులకు, విధిగా చెల్లించే దానం) దేవుని ఆగ్రహాన్ని శాంత పరుస్తుంది.

- షేఖ్ ముహమ్మద్ బిలాల్

ద్వితీయ ఖలీఫా ఉమర్ (ర) - 2

"మనుషులంతా సమానమే. ఇతరుల్ని నీ దారిననుసరించమని బలవంతం చెయ్యడంలో అర్థం లేదు. వారి తల్లులు వారిని స్వేచ్ఛాజీవులుగా కంటే, బానిసలుగా మార్చే అధికారం మీకెవరిచ్చారు. దేవుడొక్కడే సర్వాధికారి అని చాటిన సుభక్తాగ్రేసరులు హజ్రత్ ఉమర్ (ర).

ఆయన సగం ప్రపంచానికి రాజైనా తన పదవిని ప్రత్యేక అర్హతులున్నదిగా ఎన్నడూ చూడలేదు. ఆయన దృష్టిలో ప్రభుత్వమనేది ఒక పవిత్ర ధర్మ సంస్థ. ఆ సంస్థ ప్రయోజనాన్ని ఏ విధంగా భంగపరచకుండా ఉండాలనే ఆయన సర్వ శక్తులా ప్రయత్నించారు. అదే మార్గంలో అమరగుతులయ్యారు కూడా. ఆయన జీవితం మనందరికి నిత్య స్ఫూర్తి.

"దైవం, ఇస్లాం ద్వారా ఇచ్చిన గౌరవమే చాలు మాకు" అని చెప్పి ఇహలోక వాస్తవికతను తెలిపారు. ఆ దుస్తులలోనే బైతుల్ మఖ్‌దిస్ చేరుకొని అక్కడే కొంత కాలం ఉండి పరిస్థితులను చక్కదిద్దారు.

అక్కడ నుండి ముస్లింల సైన్యం ఈజిప్టు వైపుకు కదిలాయి. చాలా పట్టణాలను కైవసం చేసుకొని అలెగ్జాండరియా చేరుకొనింది. అదనపు బలగాలను సేకరించి అలెగ్జాండరియాను కూడా కైవసం చేసుకొని ఈజిప్టులో ఇస్లాం డంకా మోగించారు. ఈ విజయం హిజ్రీ శకం 20, 21 సంవత్సరాల మధ్య లభించింది.

రూపురేఖలు, గుణగణాలు

హజ్రత్ ఉమర్ (రజి) దృఢకాయులు. చెంపలమీద కండలు తక్కువ. ముఖం గంభీరంగా, తల పెద్దదిగా ఉండేది. గోధుమ రంగు వర్ణం. ముంగురులు చెదిరి, గడ్డం గుబురుగా, మీసాలు పెద్దవిగా ఉండేవి. పొడుగ్గా ఉండేవారు. అతుకులు గల సాధారణమైన దుస్తులు, చెప్పులు ధరించే వారు. తలపాగా కట్టే వారు.

సాధారణమైన అన్నపానీయాలు ఇష్టపడేవారు. రొట్టెపై జైతూన్ నూనె పూసి తినేవారు. అప్పుడప్పుడు మాంసం, పాలు, కూరగాయలు తీసుకునేవారు.

యుద్ధాలు

ఉమర్ (రజి) గారి పరిపాలనా కాలంలో చాలా యుద్ధాలు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి ఈరాన్, ఇరాఖ్, సిరియా, ఈజిప్టు. అనేక కలహాలకు గురయి నప్పటికీ అన్ని యుద్ధాలలో విజయం ప్రాప్తించింది. ఉమర్ (రజి) గారు మదీనాలోనే ఉంటూ ప్రత్యేకంగా నియమించిన వేగుల ద్వారా యుద్ధ వ్యూహాన్ని పన్నేవారు. ఆయన కనుసన్నలలోనే సైన్యం అడుగులు వేసేది. యుద్ధ పన్నాగం కొంగ్రొత్త తరహాలో ఉండేది. శత్రువులను తికమక పెట్టే విధంగా ఉండేది. ఉమర్ (రజి) గారి పేరు వినగానే శత్రువుల గుండెల్లో గుబులు పుట్టేది. అంచెలంచెలు గా ఈరాన్, ఇరాఖ్, సిరియాను వశం చేసుకున్నాక ముస్లిం సైన్యాలు ముందుకు సాగుతూ జోర్డాన్, హమస్, యర్మూక్, అంతాకియ మరియు నోబుల్స్‌ను వశ పరచుకున్నాయి. చివరకు బైతుల్ మఖ్‌దిస్ చేరుకొని హిజ్రీ శకం 16 లో దాన్ని దిగ్బంధం చేశాయి. గత్యంతరం లేక సంధికి సిద్ధమయ్యారు. అయితే అమీరుల్ మోమినీన్ ఉమర్ (రజి) గారు స్వయంగా వచ్చి సంధి పత్రంపై సంతకం చేయాలని షరతు పెట్టారు.

విషయం తెలుసుకున్న ఉమర్ (రజి) గారు మదీనాలో తన స్థానంలో అలీ (రజి) గారిని నియమించి బైతుల్ మఖ్‌దిస్‌కు బయలుదేరారు. తానొక మామూలు సిపాయిగా ప్రయాణం చేశారు. ఆయన అతుకులు వేసిన చొక్కా ధరించి ఉన్నారు. జాబియా అనే ప్రదేశానికి చేరుకోగానే అక్కడి అధికారులు ఆయనకు స్వాగతం పలికి మేలు జాతి అశ్వాన్ని, మంచి దుస్తుల్ని సమర్పించి నప్పుడు దుస్తులు, సామానులవల్ల గౌరవం లభించదని చెప్పి వాటిని త్రోసి పుచ్చారు.

ఉగ్ర రూపులే కానీ, ఖలీఫా అయిన తర్వాత తన స్వభావంలో శాంతత వచ్చింది. పరలోక విచారణ అంటే భయం. ప్రియప్రవక్త (స) పట్ల అమిత మైన ప్రీతి, విధేయత. బైతుల్ మాల్ పట్ల కడు జాగ్రత్తగా వ్యవహరించేవారు. సాధు స్వభావవులు, ఉన్నదాంతోనే సంతృప్తి, మనస్తత్వం ఆయనది. బాధ్యతాయుత ప్రవర్తన, సంఘసేవ ఆయన ప్రత్యేకత. పరలోక భీతి, వాగ్దాన పాలన, న్యాయశీలత, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడటం ఆయన్ను నాయకమన్యుల్లో అగ్ర భాగాన నిలబెట్టాయి.

హజ్రత్ ఉమర్ (రజి) గారి కాలంలో సువిశాల రాజ్య విస్తరణ జరిగింది. అనేక కొత్త పద్ధతులు ప్రవేశ పెట్టారు. తన అధీనంలో ఉన్న మొత్తం రాజ్యాన్ని సులభంగా పాలించటం కోసం 13 రాష్ట్రాలుగా విభజించి ప్రతి రాష్ట్రానికి ఒక అధికారిని నియమించారు. (మక్కా, మదీనా, సిరియా, అల్జీరియా, బస్రా, కూఫా, ఫలస్తీనా (ఏలియా, రమల్లా), ఈజిప్టు (ఎగువ, దిగువ భాగాలు), ఖురాసాన్, ఆజర్‌బాయిజాన్, పారసీకము (ఈరాన్).

అధికారుల విభాగాలు:

వాలి (గవర్నర్). కాతిబ్ (ప్రధాన కార్యదర్శి). కాతిబె దివాన్ (రక్షణ శాఖ కార్యదర్శి). సాహబె ఖిరాజ్ (కలెక్టర్). సాహబె అహ్‌దాస్ (పోలీసు ఆఫీసరు). సాహబె బైతుల్ మాల్ (కోశాధికారి). ఖాజిఉల్ ఖుజాత్ (ప్రధాన న్యాయమూర్తి). వీరికి ప్రత్యేక అధికారాలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయం, విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ప్రజలు, అధికారులు సమానంగా బజారులో తిరిగేవారు. 10 సంవత్సరాల 6 నెలల 4 రోజులు ఖిలాఫత్ పాలనను సాగించి నిజమైన ప్రజాస్వామ్య పరిపాలన అంటే ఏమిటో లోకానికి చాటి చెప్పిన మహా మనీషి ఆయన.

మనిషి వికాస ప్రదాయిని నమాజు

- మౌలానా వహీదుద్దీన్ ఖాన్

➪నమాజు మనిషికి సమయ పాలన నేర్పుతుంది. ప్రతి నమాజ్‌కు ఒక వేళ ఉంది. దాన్ని వేళకు విధిగా చేయాలి. "నిజానికి నమాజు విశ్వాసులు నియమం తప్పకుండా వేళకు విధిగా పాటించవసిన విధ్యుక్త ధర్మం" (నిసా: 103)

➪నమాజు చేయడానికి ఉపక్రమించినప్పుడు పరిశుద్ధలై ఉండాలి. "విశ్వాసులారా! నమాజు చేయడానికి సిద్ధమైనప్పుడు ముందుగా మీ ముఖాన్ని, మోచేతుల దాకా చేతుల్ని కడుక్కోండి....(వీర్య స్ఖలనం జరిగి) అశుద్ధావస్థ ఏర్పడితే శుభ్రంగా తలంటు స్నానం చేయండి". (మాయిదా: 6)

➪నమాజు వేళ కాగానే పూర్తి ఏకాగ్రతా చిత్తంతో అల్లాహ్ వైపుకు మరలాలి. "సదా నీ ప్రభువు నామం స్మరిస్తూ ఉండు. అన్నింటినీ వదలి ఆయనకే అంకితమైపో". (ముజ్జమ్మిల్: 8)

➪నమాజ్ మనిషి చెడు పనుల నుండి ఆపుతుంది. "నిస్సందేహంగా నమాజు (మనిషిని) సకల చెడు, అశ్లీల చేష్టల జోలికి పోకుండా నిరోధిస్తుంది". (అన్కబూత్: 45)

➪నమాజు మనిషి దేనికి ముందు ప్రాధాన్యతనివ్వాలో, దేనికి ద్వితీయ స్థాయి అంశంగా ఎంచాలో నేర్పుతుంది. "విశ్వాసులారా! జుమా రోజున నమాజు కోసం పిలుపు ఇచ్చినప్పుడు మీరు వెంటనే అమ్మకం, కొనుగోళ్ళ వ్యవహారాలు వదిలేసి అల్లాహ్ స్మరణ వైపు పరుగెత్తండి. మీరు అర్థం చేసుకుంటే ఇది మీకెంతో శ్రేయస్కరమైనది". (జుమా: 9)

➪నమాజ్ మనిషిలో ఆహంభావాన్ని అంతం చేసి అణకువను, వినయ విధేయతలను జనింపజేస్తుంది. "వారు నమాజులో ఎంతో అణుకువ, నమ్రతలు పాటిస్తారు". (మోమినూన్: 2)

➪ నమాజు మనిషికి సోదర భావాన్ని, సమైక్యతను, అందరిని సమ దృష్టితో చూసే గుణాన్ని పెంపొందించుకునే శిక్షణ నిస్తుంది. "రుకూ చేసేవారితో కలిసి మీరు కూడా నా ముందు మోకరిల్లండి". (బఖరా: 43)

➪నమాజు ఇహం అనే వారిధిని దాటేందుకు మనిషి పాలిట వారధిగా నిలుస్తుంది. దాని సహాయంతో మనిషి దైవ ప్రసన్నతను చూరగొంటాడు. "విశ్వాసులారా! సహనం మరియు నమాజు ద్వారా సహాయం అర్థిస్తూ ఉండండి. అల్లాహ్ సహనం వహించే వారికి తోడుగా ఉంటాడు". (బఖరా: 153)

➪నమాజు మనిషిలో నిరపేక్షతను పెంచుతుంది. దైవానికి దగ్గర చేస్తుంది. "సజ్దా చెయ్యి. తద్వారా (నీ ప్రభువు) సాన్నిధ్యాన్ని పొందు". (అలఖ్: 19)

➪నమాజు మూఢాచారాలను విడనాడేలా మనిషిని పురిగొల్పుతుంది. (అవిశ్వాసులు) ఇలా అన్నారు: "షుఐబు! మా తాతా ముత్తాల పూజిస్తూ వస్తున్న ఈ విగ్రహాలను ఆరాధించడం మానుకోవాలా? మా ధనాన్ని మాకిష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టుకునే అధికారం కూడా మాకు లేదా? ఇదేనా నీ నమాజు నీకు నేర్పుతున్నది?" (హూద్: 87)

➪నమాజు మనిషికి ఓ బలమైన వ్యక్తిత్వాన్ని ప్రసాదిస్తుంది. లోనా బైటా ఒకేలా ప్రవర్తించేలా అతన్ని మలుస్తుంది. "వారి ముఖాలపై సాష్టాంగ ప్రణామచిహ్నాలు ఉంటాయి ఆచిహ్నాల్ని బట్టే వారిని గుర్తించవచ్చు". (ఫతహ్:29)

➪నమాజు మనిషిలో ధైర్యాన్ని, మనోస్థయిర్యాన్ని పెంపొందిస్తుంది. "వారు నిత్యం క్రమం తప్పకుండా నమాజ్ విధిని పాటిస్తారు." (మఆరిజ్: 33)

➪నమాజు మనిషిలో బాధ్యతాయుత ప్రవర్తనను పెంచుతుంది. "అతను ప్రార్థన చేస్తూ, పరలోకంలో ఎదురయ్యే పరిణామాలను గురించి భయపడుతుంటాడు". (బఖరా: 238)

నమాజ్ దైవ నామ స్మరణకు ప్రతిరూపం. దైవాన్ని స్మరించడమంటే భావం తన మహోపకారిని, తన యజమానిని కీర్తించడం అన్న మాట. భక్తిప్రపత్తులతో కూడిన ఈ స్తోత్రాలాపన నిరంతరం కొనసాగుతుంది. అతనికి అల్లాహ్ జ్ఞప్తికి రాగానే ఆయన ఎదుట వంగుతాడు. మోకరిల్లుతాడు. తన దీనావస్థను వ్యక్త పరుస్తాడు. నఖశిఖపర్యంత అణకువ భావాన్ని ప్రదర్శిస్తాడు. మనిషి ఏకాగ్రత చిత్తంతో నమాజు సలుపుతున్నప్పుడు-ఒక విధంగా నమాజు అతన్ని కనిపెట్టి ఉండే అద్భుత సాధనం అవుతుంది. అతని మనస్సు అతన్ని చెడు వైపునకు, నీతి బాహ్యత వైపునకు పురిగొల్పగానే తాను దైవంతో చేసిన వాగ్దానాన్ని అతనికి గుర్తు చేస్తుంది. తద్వారా మనిషి తన వైఖరి అల్లాహ్‌తో చేసుకున్న వాగ్దానాన్ని భగ్నం చేసేది కారాదని నిశ్చయించుకుంటాడు. ఆ విధంగా నమాజు అతన్ని అన్ని రకాల చెడుల నుండి ఆపుతుంది.

మనిషి హృదయంలో దైవభీతి నాటుకు పోతుంది. దైవ కారుణ్యం పట్ల అతనిలో శ్రద్ధాసక్తులు కలగినప్పుడు నమాజు అతని కోసం ఒక అలవాటుగా ఉండదు - అది అతని అణువణువులోనూ నాటుకు పోతుంది. దైవసంస్మరణ అతని పూర్తి ఆత్మావస్థ తాదాత్మ్యం చెందుతుంది. అతని హృది అద్భుతానంద సుందర జగత్తులో విహరిస్తుంది. అతని మనస్సు నెమ్మదిస్తుంది. అతని ఆత్మ దైవ ప్రేమలో తన్మయం చెందుతుంది. శరీరానికి శిఖరమైన శిరస్సు కేవలం ఆ సర్వేశ్వరుని సన్నిధిలో మాత్రమే వొంగుతుంది. నమాజు అతని సఖి, శిఖి అయిపోతుంది. అదే అతని పాలిట వారిధి, వారధి అయి నిలుస్తుంది. తద్వారా అతని మోముపై గాంభీర్యం, మౌనం, జాగురూకత, ప్రేమ భావం, పరలోక చింతన తొణికిసలాడుతుంది. అతన్ని చూడగానే 'ఇతను నికార్సయిన నమాజీ' అన్న సంకేతం ఎదుటి వ్యక్తికి అందుతుంది. దేవుని రంగులో రంగరించబడిన సుభక్తాగ్రేసరుడంటే ఇతనే మరి.

జోలాలి పాడరా....!

– అబుల్ హసన్

జోలాలి యా అల్లాహ్ అంటూ అంటూ; నువ్
మేల్కోవాలి సల్లీ అలా అంటూ అంటూ

దుష్టుల దౌష్ట్యాలను సహించాలి
ధూర్తుల దురాగతాలను భరించాలి
మమతల మల్లెలు జల్లుకుంటూ ఆగక నువ్
సాగిపోవాలి 'యా రహీమ్' అంటూ అంటూ
"జోలాలి...."

ముళ్ళ బాటనైనా నడవాలి దాన్ని
పూదోటగా మలచుకోవాలి ప్రతి క్షేత్రంలో
నువ్ మకుటం లేని మారాజుగా ఎదగాలి
'యా ఫత్తాహ్! యా ముయిజ్జ్' అంటూ అంటూ
"జోలాలి...."

సాత్వికత నీ సఖి, శిఖి అవ్వాలి
ప్రజలందరితో నువ్ ప్రేమగా మెలగాలి
విధేయతా పూలు నీలో విరబూయాలి
ఖుర్‌ఆన్ చేబూని నువ్ కదలాలి
'అజిల్ ఇలైక రబ్బీ లి తర్వా' అంటూ అంటూ
"జోలాలి...."

కర్రి మబ్బుల్లో వెలుగు ముగ్గులు వేయాలి
దిక్కులన్నీ పిక్కటిల్లేలా సత్య శంఖం ఊదాలి
నువ్ మసక చీకట్లను పారద్రోలాలి
'అల్లాహు నూరుస్సమావాతి వల్ అర్జ్' అంటూ అంటూ
"జోలాలి...."

కలత చెందిన మనసుల్లో శాంతి సౌరభాలు జల్లాలి
కరడు గట్టిన గుండెల్లో కరుణ రసాలు నింపాలి
నువ్ కారుణ్యమూర్తి బాటన నడవాలి
'ఇన్నక లఅలా ఖులుఖిన్ అజీమ్' అంటూ అంటూ
"జోలాలి...."

అవరోధాల్ని, అడ్డుగోడల్ని అవలీలగా దాటాలి
నువ్ ధర్మోన్నతి కోసం పాటు పడాలి
నువ్ జీవితాన్ని చరితార్థం చేసుకోవాలి
'యా జల్ జలాలి వల్ ఇక్రామ్' అంటూ అంటూ
"జోలాలి...."

తూరుపు సంధ్య ఎరుపు అది జీవితపు మరో మలుపు
పడమటి సంధ్య ఎరుపు అది పరలోక జీవితానికి విడుపు
"అద్దున్యా మజ్రవుల్ ఆఖిరా
మా తజ్‌రా తహ్‌స్వుదు"
పుట్టిన ప్రతి జీవికి మరణం తప్పదు
కాటి మట్టిలో కల్పేంత వరకు విధి ఒప్పదు
ఇదేం వింతో గాని జీవితం ఓ మంచు బిందువు
అది ఏదో ఒకనాడు రాలిపోక మానదు
"కుల్లు మన్ అలైహా ఫాన్ వయబ్ఖా
వజ్హు రబ్బిక జుల్ జలాలి వల్ ఇక్రామ్"
మరణ దూత వాకిల్లో వచ్చి వాలాక
ఏ కోకిలా నీ కోసం పాడదు
ఏ అనందాశ్రువూ నీ కోసం నర్తించదు
ఏ శబ్దమూ అర్థమై విన్పించదు
ఏ హస్తమూ అభయమై దీవించదు
ఏ క్షణమూ ఆలస్యం అవ్వదు
"ఇజా జాఅ అజలుహా లా యస్‌తాఖిరూన
సాఅతంవ్ వలా యస్‌తక్డిమూన్"
అస్తమించడానికే ఉదయిస్తాడు సూర్యుడు
వాడిపోవడానికే పూస్తాయు పూలు
నేలకొరగడానికే లేస్తాయి అలలు
చావడానికే పుడతారు ప్రజలు
"కుల్లు నఫ్సిన్ జాయిఖతుల్ మౌత్; వ ఇన్నమా
తువఫ్ఫౌన ఉజూరకుమ్ యౌమల్ ఖియామహ్"
పుష్పాలు పోతేగానీ ఫలములు రావు
నక్షత్రాలు మాయమైతేగానీ సూర్యుడు రాడు
శిశిరం మరణిస్తేగానీ వసంతం రాదు
శ్వాస ఆగితేగానీ సత్యం తెలవదు
"వ మల్ హయాతుద్దున్యా
ఇల్లా మతావుల్ గురూర్"
జీవిత మాధుర్యం చవి చూడాలంటే – హృదయం
దైవ సంస్మరణ స్వాతి చినుకుల్లో తడవాలి; కామ,
క్రోధ, మోహ, మద, మత్సర్యాలను జయించాలి
లేదంటే జీవితం నిరర్థకం అవుతుంది
మనిషి నివాసం నరకం అవుతుంది
"ఫమన్ జుహ్‌జిహా అన్నార్ి వ
ఉద్ఖిలల్ జన్నత ఫఖద్ ఫాజ్"



పూ పరిమళం



స్థిత ప్రజ్ఞులు హజ్రత్ లుఖ్మాన్ (అ) గారి సత్యోక్తి

జ్ఞానం మంచిది (హసన్). సహనంతో కూడిన జ్ఞానం చాలా మంచిది (అహ్‌సన్). మౌనం మంచిది(హసన్). మౌనంలో ప్రవీణత ఉంటే చాలా మంచిది (అహ్ సన్). నా కుమారా! నాలుక శరీరానికి ప్రతినిధి. కావున నీ నాలుకతో నీ శరీరాన్ని హానికలిగించే విషయాల నుంచి దాన్ని దూరముంచు. లేదా అల్లాహ్ యొక్క ఆగ్రహం నీపై విరిచుకు పడుతుంది.

మనుషులు నాలుగు రకాలు

1- **జ్ఞాని:** తనకు తెలిసింది ఏ పాటిదో తెలుసుకున్నవాడు. అతనికి సలాం చేయండి.

2- **మరచినవాడు:** తనకు తెలుసన్న విషయం తెలియనివాడు. అతన్ని గుర్తు చేయండి.

3- **అజ్ఞాని:** తనకు తెలియదన్న విషయం తెలుకున్నవాడు. అతన్ని నేర్పించండి.

4- **మూర్ఖుడు:** తనకు తెలియదన్న విషయం తెలియనివాడు. అతనికి దూరగా ఉండండి.

అమూల్యమైన ఉపదేశం

విద్యార్జన ప్రతి ఒక్కరి ముఖ్యావసరం. అది శ్రమతో, శ్రద్ధతో కూడుకున్న విషయం. దాన్ని కాపాడుకోవటం కోసం అంకిత భావం అవసరం. దాన్ని ఆచరిస్తూ కాపాడుకోవాలంటే సంకల్ప శుద్ధి చాలా అవసరం.

నిర్దయమైన హృదయం – ఎన్ని ఆధారాలున్నా సత్యాన్ని స్వీకరించదు.

ఆచరించేటప్పుడు అల్లాహ్ నిన్ను చూస్తున్నాడనీ, మాట్లాడే టప్పుడు అల్లాహ్ వింటున్నాడనీ, మౌనం వహించేటప్పుడు నీ మదిలో దాగిన రహస్యాలు సయితం ఆయనకు తెలుసునని గుర్తించుకో!

తౌహీద్ లేకపోతే ఏ ఆచరణా స్వీకరించబడదు.

మంచి మాటలు

అందం తొందరగా కంటికి పాతబడి పోతుంది. సౌశీల్యానికి మాత్రమే ఎప్పుడూ నశించని ఆకర్షణ ఉంటుంది.(గురజాడ)

అందమైన ప్రతీది మంచిది కాదు, కానీ మంచిది మాత్రం అందమైనదే.

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చెయ్యాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగల్గుతాడు.(జి.ముర్రే)

అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది. (రామకృష్ణ పరమహంస)

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు. (సిసిరో)

తనకై తాను మంచి విద్యార్థి కాలేని వాడు ఎన్నటికీ మంచి ఉపాధ్యాయుడు కాలేడు. (లాలా లజపతి రాయ్)

మీకు తెలుసా ?

అయిదు విషయాలు అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదు.(1) ప్రళయానికి సంబంధించిన జ్ఞానం.(2) వర్షం గురించి .(3) మాతృగర్భంలో ఏముందో. (4)మనిషి రేపు ఏం చేయనున్నాడో.(5) మనిషి ఏ గడ్డపై మరణిస్తాడో.

బైతుల్ ముఖద్దస్‌లో ఖుబ్బతుస్సఖ్‌ర నిర్మించాలని ఆదేశించివవారు ఉమవీ ఖలీఫా అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్.

దైవగ్రంథం ఖుర్‌ఆన్‌లో 114 సూరాలు (అధ్యాయాలు)న్నాయి.

మస్జిదున్నబవీని మొట్టమొదట సారి (తౌసీ) విస్తీరణ పరచినవారు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్(ర)

నూహ్ తూఫాన్ తరువాత మొట్టమొదట సారి విగ్రహారాధనకు గురైవవారు అరబ్‌కు చెందిన ఆద్ జాతి వారు.

దజ్జాల్ భూమిలో 40 రోజులుంటాడు. ఒక రోజు ఒక సంవత్సరం. ఒక రోజు ఒక నెల. ఒక రోజు ఒక వారంలా. మిగితా రోజులు మామూలుగానే ఉంటాయి. అనగా రెండు సంవత్సరాల రెండు నెలల 15 రోజులన్నమాట.

సృష్టిలో మొట్టమొదట సృష్టించబడింది కలము. అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం ఆది నుండి అంతం వరకు జరిగే విషయాలన్నింటినీ అది లిఖించింది.



సుగంధ మల్లెలు పిల్లలు

హజ్రత్ అబ్దుల్లాహ్ (ర) గొప్ప ప్రతిభావంతులైన సహాబీ. ఆయన గారి తండ్రి పేరు మస్‌వూద్ (ర). ఆయన సయితం గొప్ప పండితులు. ప్రియ ప్రవక్త (స) వారి సహచరులు ఆయన మేధను ఎంతగానో మెచ్చుకునే వారు. కూఫా పట్టణంలో ఆయన ఖుర్‌ఆన్ నేర్పేందుకు ఓ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో గొప్ప గొప్ప పండితులు హాజరయ్యే వారు. ఖుర్‌ఆన్ సారాంశాన్ని అర్థం చేసుకునేందుకు, అర్థం అయ్యేలా బోధించేందుకు వారు కృషి చేసేవారు.

ఆయన గారికి విద్య అన్నా, విద్యార్థులన్నా, విద్యావంతులన్నా వల్లమాలిన అభిమానం. ఎక్కడైనా, ఎప్పుడైనా పిల్లల్ని చదువుతూ గనక చూస్తే మహా సంబరపడిపోయేవారు. వారిని తన పసిడి పలుకులతో ప్రోత్సహించేవారు: "శభాష్ పిల్లలూ! మీరు విజ్ఞాన నిధులు. మీరు చీకట్లను పారద్రోలే కర దీపికలు. ప్రస్తుతం మీరు చినిగిన దుస్సులతో ఉన్నారు. కానీ మీ హృదయాలు మాత్రం మసి రహిత, కల్మష రహిత పూ రేకులు. విద్యార్జన కోసం మీరు ప్రాపంచిక వ్యవహారాలన్నింటికి దూరంగా ఈ చిన్నపాటి గదుల్లో బంధీ అయివున్నారంటే– లోకాన్ని, లోకుల్ని; కర్కశక మనస్కుల, కరడు గట్టిన గుండెల, ధూర్తుల, దుర్మార్గుల, కామాంధుల, కబంద హస్తాల నుండి కాపాడటానికే. మానవత్వ మందారాల్ని మనస్సున పుష్పింపజేసే మలయ పవనాలు మీరు. జాతి, దేశం గర్వించే సుగంధ మల్లెలు మీరు. చదవండి, బాగా చదవండి. చరిత్రను తిరగ వ్రాసే మీ కలాలకు పదును పెట్టండి. పదండి ముందుకు, పదండి తోసుకు. ఈ తరం మీది! ఈ తరుణమూ మీదే!! అంతా మీదే!!! అంతా మీరే!!!! అల్లాహ్ మీకు రక్ష!

నాలుగే నాలుగు మాటలు

1) విద్య వింత పశువుని సయితం విలువైన స్థానంలో కూర్చో బెడుతుంది. అవిద్య గొప్పింటి బిడ్డను సయితం అపకీర్తి పాల్జేస్తుంది.

2) మీ వాదం సరయినదే అయినా వాదోపదాలకు దిగొద్దు; విజ్ఞానితో అయినా, అజ్ఞానితో అయినా. ఎందుకంటే– విజ్ఞానితో వాదోపదాలకు దిగితే విద్య నేర్చుకునే సువర్ణావకాశం కోల్పోతారు. అజ్ఞానితో వాదిస్తే అతడు మిమ్మల్ని బాధిస్తాడు. తిట్ల తాంబూలాలతో మీ తాట తీస్తాడు. మాట మీలో ఉన్నంత వరకూ దానికి అధికారి మీరు; అది కాస్త వెలువడిందంటే మీరు దానికి బానిస కాక మానదు.

3) విజ్ఞుల సహచర్యం మిక్కిలి ప్రయోజనకరం. వారు – మీలో మంచిని చూస్తే మెచ్చుకుంటారు. చెడును చూస్తే మన్నిస్తారు. మీ వల్ల ఏదైనా పొరపాటు దొల్లితే కసురుకోరు, నిదానంగా నచ్చ చెబుతారు. తెలివి తక్కువ పనేదయిన మీ వల్ల జరిగితే తెలిసి వచ్చేలా చేస్తారు. ఒకవేళ సాక్ష్యం ఇవ్వాల్సి వస్తే నిజం చెప్పి మీకు మేలు చేస్తారు.

4) విద్య నేర్వండి. నేర్చుకున్నాక దాని బరువు బాధ్యతలను సయితం స్వీకరించండి. హాస్యం, ఆటపాటలతో విద్యను కలుషితం చేయకండి. అలా గనక మీరు చేస్తే ప్రజలకు విద్య అంటే, విద్యార్థులంటే విరక్తి కలిగే ప్రమాదం ఉంది.

స్ఫూర్తినిచ్చే సూక్తి

- నీ కుమారునితో మొదటి 5 సంవత్సరాలు తనే రాజు అన్నట్టు మసలుకో. తర్వాత పది సంవత్సరాలు అతన్ని విధ్యార్థిగా భావించి నడచుకో. ఆ తర్వాత అతనితో ఓ స్నేహితునిలా ప్రవర్తించు. (ఆర్యోక్తి)
- పరులపై ఆధారపడేవాడి ఆకలి మరింత పెరిగిపోతుందే తప్ప తీరదు. (అరబీ సూక్తి)
- ఉపకారం నోరు నొక్కేస్తుంది. (అరబీ సూక్తి)
- ఎలాంటి స్నేహితురాలైనా చెల్లికి సరితూగదు. (క్రిస్తీనాల్ రిసేతీ 1862)
- నీకు సాధ్యం కానిదాన్ని, సంశయానికి గురి చేసేదాన్ని వదిలెయ్యి. చేతనయింది, సందేహాస్పదం కానిది చెయ్యి". (అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స))
- తక్కువతో రాజీ పడని వాడు ఎంత లభించినా తృప్తి చెందడు. (జర్‌మన్ సూక్తి)
- ఎవరయితే అప్రతిష్ట పాలవుతానని నక్కి నక్కి నడుచుతాడో అతడు ఎప్పుడో ఒకప్పుడు అవమానం పాలయి తీరతాడు. (ఫ్రాన్స్ సూక్తి)
- గొప్ప మాట అంటే, తక్కువై ఉండాలి. సత్యమై ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఉండాలి. (ముహమ్మద్ (స))
- దేన్నయితే మనం మార్చలేమో దాన్ని భరించడం తప్ప మార్గం లేదు. (లాటీన్ సూక్తి)
- ఇల్లు తక్కువ ధరకు అమ్మేశానని వారు నన్ను ఎత్తి పొడుస్తున్నారు. నేను కుడా చెప్పేశాను: "ఆపండయ్యా మీ వ్యర్థ సంభాషణ – ఇంటి విలువ ఇరుగుపొరుగు వారిని బట్టి ఉంటుంది". అని (అరబీ సూక్తి)
- ప్రజల చిన్న చిన్న తప్పులను వెతకడం మానెయ్యి. లేదా; వారు నీ పెద్ద పెద్ద రహస్యాలను బయట పెట్టే ప్రమాదం ఉంది. (ఫారిస్ దొమెరియా 1702)
- ఎక్కడ ద్వీడ అంతరిస్తుందో అక్కడ విపత్తుల విత్తులు నాటుకుంటాయి. (ముహమ్మద్ (స))
- నాలుగు విషయాల వల్ల నాలుగు లాభాలు కలుగుతాయి: 1) క్షమ వల్ల ప్రశాంతత. 2) మంచితనం వల్ల మర్యాద. 3) విశాల హృదయం (సేవ చేసే తత్వం) వల్ల యాజమాన్యం. 4) కృతజ్ఞత వల్ల వృద్ధి వికాసం. (ప్రవక్త ముహమ్మద్ (స))

కువైట్ స్వాతంత్ర్య సంబరాలు

ఐపిసి ఆసిమా బ్రాంచ్ ఆధ్వర్యంలో అన్ని భాషల న్యూ ముస్లింలు 25 - 02 - 2011 వ తేదీ శుక్రవారం నాడు కువైట్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆనందభరిత వాతావరణంలో గ్రీన్ లాండ్‌ను సందర్శించారు. మౌలానా సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ దేశాభిమాన ప్రాముఖ్యతను విశదపర్చారు. తెలుగు న్యూ ముస్లింలు ఎంతో ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. చివర్లో వారందరూ ఐపిసికి నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు,.



ఫహాహీల్ బ్రాంచీ ఆధ్వర్యంలో....

ఐపిసి ఫహాహీల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో తెలుగు న్యూ ముస్లింలు 25 - 02 - 2011 వ తేదీ శుక్రవారం నాడు కువైట్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆనందభరిత వాతావరణంలో సముద్ర తీరాన సరదాగ విహరించారు. మౌలానా షేఖ్ హబీబుర్రహ్మాన్ జామయి గారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం సంతోషంగా ముగిసింది. చివర్లో వారందరూ ఐపిసికి నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు,.



కువైట్‌లో గణతంత్ర దిన సంబరాలు

భారత గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఐపిసి ఖైతాన్ బ్రాంచ్ తెలుగు సెక్షన్ ప్రబోధకులు మౌలానా షేక్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు కువైట్‌లోని ఎంబసీని సందర్శించారు. తెలుగు లేడీస్ సెక్షన్ దాయియా సయితం పాల్గొన్న ఈ కార్యక్రమంలో దేశాభిమానానికి సంబంధించి వెలువడిన నెలవంక స్పెషల్ ఇష్యూను పంచడం జరిగింది. ఆద్యంతం అహ్లాదకర వాతావరణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ సంబరాలు అందరినీ అలరించాయి.







అరబీ క్లాసు విద్యార్థులు

ఐపిసి వఫ్రా బ్రాంచీ ఆధ్వర్యంలో ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలు

ఐపిసి వఫ్రా బ్రాంచీ అరబ్బేతర ముస్లింల కోసం ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలను నిర్వహించింది. ఈ పోటీల్లో దాదాపు 227 మంది పాల్గొన్నారు. ఈ క్వాంటెస్ట్‌లో పాల్గొన్న విజేతలకు 12-02-2011 తేదీన వఫ్రా జమ్‌యిఅ మస్జిద్‌లో గొప్పగా సన్మానించారు. ప్రోత్సాహకర వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోటీ నిర్వాహ కులు శ్రీ అద్నాన్ ఇబ్రాహీమ్ విచ్చేశారు. అలాగే ఐపిసి బ్రాంచీలన్నింటి ముదీర్ శ్రీ మునీఫ్ అజమీ గారు మరియు వఫ్రా, జూర్ బ్రాంచీల ముష్రిఫ్ శ్రీ హాది లాఫీ ఉతైబీ సయితం పాల్గొన్నారు. సన్మాన సభలో ఐపిసి ప్రబోధకులతోపాటు దాదాపు 300 మంది హాజరయ్యారు.










ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

పత్రికా రచన ఒక అద్భుతమైన కళ



పత్రికా రచన కేవలం ఒక రచనా ప్రక్రియ మాత్రమే కాదు, అదొక అద్భుతమైన కళ! అదో నిరంతర సాధన!! ఓ కఠోర అభ్యాసం!!!

పాత్రికేయుడు ఓ వైపు తన వ్యక్తిత్వాన్ని, ప్రామాణికతను నిలుపుకుంటూనే మరోవైపు పత్రిక యాజమాన్యాన్ని మెప్పించటం, పత్రికారంగ విలువలకు విఘాతం కలగకుండా జాగ్రత్త పడటం అనేది సాధారణ విషయం కాదు - అది కత్తి మీద సాము లాంటిది!

పాఠకులకు అనుదినం తాజా వార్తల్ని అందించే దిన పత్రికలు సయితం ఒక పార్టీ తరఫునో, ఒక వాణిజ్యవేత్త తరఫునో, ఒక సామాజిక వర్గం తరఫునో, ఒక ప్రత్యేక సిద్ధాంతం తరఫునో వకాల్తా పుచ్చుకుని 'న్యూస్'లో 'వ్యూస్'ని జొప్పిస్తున్న నేటి ఆధునిక యుగంలో పాత్రికేయుని పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారయింది.

ఏ క్షణంలో పత్రికాధిపతి భృకుటి ముడిపడినా పాపం ఆ ఉద్యోగి బలైపోవలసిందే. లేదు అంటే చరిత్ర అడక్కుండా చెప్పి నట్టు వినాలి. ఎన్నోసార్లు అంతరాత్మ ప్రబోధనానికి వ్యతిరేకంగా మసలుకోవాలి. అదీ కాదంటే ఆ పత్రికాధిపతి భావజాలంలో కొట్టుకుపోతూ తన రచనా ప్రక్రియను కొనసాగించాలి.

అయితే తొలి నుంచి ఒక దృక్పథానికి కట్టుబడిన రచయితకు, అతని భావాలు భావనలతో సమరసం చెందే పత్రికా సంస్థ లభించినప్పుడు ఏ చిక్కూ ఉండదు. పైగా అతని ఆలోచనలు వికసిస్తాయి. అతనికి అంతకన్నా కావసిందేముంటుందీ? యుక్త వయస్సులో 'గీటురాయి' లాంటి సైద్ధాంతిక వార పత్రికలో పని చేసిన నాకు, నడి వయస్సులో 'నెలవంక' లాంటి సందేశ ప్రధానమైన మాస పత్రికకు సంపాదకత్వం వహించే సువర్ణావకాశం లభించింది. దైవకృప వల్ల ఏనాడూ సైద్ధాంతిక వ్యామోహానికి లోనయి అంతర్మథనం చెందాల్సిన క్లిష్ట ఘడియ రాలేదు. అయినప్పటికీ మానవ సహజమైన దౌర్బల్యాలకు మనలో ఎవరూ అతీతులు కారు. ఒక్కోసారి మనం మనలోని 'ఇగో' కోసం సంస్థల ఆశయాలను విస్మరిస్తూ ఉంటాము. విశాల దృక్పథాన్ని కూడా మరచిపోతూ ఉంటాము. మీ ఈ మిత్రుడు కూడా ఈ దౌర్బల్యానికి అతీతుడు కాడని చెప్పుకోవడానికి సిగ్గు పడటం లేదు.

2007 నాటి సంగతి -

భారతదేశానికి చెందిన ఒకానొక జమాఅత్ నాయకుని గురించి 'నెలవంక'లో రెండు పేజీల వ్యాసం వచ్చింది. సంపాదకునిగా నా దృష్టిలో అది ముఖ్యమైన వ్యాసమే. కాని 'నెలవంక'కు అప్పట్లో పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్న అబూ సవూద్ అందుకు సుముఖంగా లేరు. పత్రిక ప్రెస్‌కి వెళ్ళే ముందు ఆ వ్యాసాన్ని తీసివేయించారు. నేను నొచ్చుకునాను. ఎడిటర్‌ని అయివుండి కూడా నా మాట నెగ్గించుకోలేకపోయా నన్న బాధ నా మస్తిష్కాన్ని తొలచివేసింది. మరునాడే రాజీనామా పత్రం సమర్పించాను. మూడు రోజులు ముభావంగానే గడిపాను. నాల్గో రోజు అబూ సవూద్ నన్ను తన ఛాంబర్‌లోనికి పిలిపించి మాట్లాడారు. ఆ సంభాషణ ఇలా సాగింది -

"బ్రదర్ అజీజుర్రహ్మాన్! ఇటువంటి ఒక పత్రికను నువ్వు కుఖైటోలో ఒంటరిగా వెలువరించగలవా!?"

"....."

పోనీ, నీ స్వదేశంలోనయినా వ్యక్తిగత స్థాయిలో ఇంత నాణ్యమైన పత్రికను ప్రచురించగలవా?"

"లే.....దు....."

"అయితే విను. 'నెలవంక' నీ పత్రికగానీ, నా పత్రికగానీ కాదు. ఇది ఐపిసి మ్యాగజైన్. ఇందులోని ఒక్కొక్క వ్యాసానికి, ఒక్కొక్క అక్షరానికి మనం జవాబుదారులం. ఎందుకంటే మనం ఐపిసి ప్రతినిధులం. ఐపిసి మనపై కీలకమైన బాధ్యత మోపింది. 20 పేజీల చిన్న మ్యాగజైన్‌లో ఇండియాకి చెందిన ఒక నాయకుని గురించి రెండు పేజీల వ్యాసం అవసరం లేదు. అదలా ఉంచితే మనల్ని చాలా మంది గమనిస్తున్నారు. సమస్యల్ని కొనితెచ్చుకోకూడదు సుమా!" అంటూ నా రాజీనామా పత్రాన్ని వాపసు చేశారు.

నా ఆవేశం చల్లారిన తర్వాత గాని ఈ 'సముదాయింపు'లో దాగివున్న మర్మం మింగుడుపడలేదు.

- అబుల్ తాసన్

నేటి బాలలే రేపటి పౌరులు 12

ఒక రోజు 'రహ్మత్ నగర్'కి బాగా పేరు గాంచిన ఒక పెద్ద గురువు వచ్చారు. ఆయన పేరు ఉస్మాన్. వారికి తోడుగా ఇమామ్ గారు కూడా ఉన్నారు. ఇమామ్ గారు అలీతో అన్నారు:'వీరు మహాత్ములు. మంచి ధర్మోపదేశకులు. విద్యార్థులంటే వీరికి అపరిమితమైన ప్రేమ. ప్రతి జిల్లా లోని మదర్సాలకు వెళ్ళి విద్యార్థులకు ఉపదేశం ఇచ్చే అనుమతి వీరికి ఉంది. ముఖ్యమైన పని మీద విజయవాడ వెళ్తూ మన ఊరిలో దిగారు. ఆ సమయంలో నేను బస్టాండ్‌లో ఉండబట్టి అతి కష్టం మీద ఒప్పించి మరీ మన బాల విహార్‌కు తీసుకువచ్చాను. అలీ వారికి 'సలామ్' చేసి సాదరంగా ఆహ్వానిస్తూ కుర్చీ వేశాడు. 'మౌలానా! రేపు తమరి కార్యం పూర్తయ్యేంత వరకూ మా అతిథ్యాన్ని స్వీకరించండి' అన్నారు ఇమామ్ గారు. ఇటు-రేపు ఆదివారం కదా! విహార యాత్రను వాయిదా వేసి పిల్లల కోసం మౌలానా ద్వారా హితబోధ చేయించాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు అలీ. అదే విషయం అటు ఇమామ్ గారితోనూ చర్చించాడు. తర్వాత పిల్లల పేరెంట్స్ వద్దకు వెళ్ళి విషయాన్ని తెలిజేశాడు. దానికి అందరూ సరేనన్నారు.

మరుసటి రోజు - చూడండి పిల్లలూ! ఇప్పుడు మౌలానా ఉపదేశిస్తారు. మీరం దరూ శ్రద్ధగా వినండి. అల్‌హమ్దు లిల్లాహ్ అంటూ ప్రారంభించారు. దేఖో ప్యారే బచ్చో! ఈ నిఖిల జగతిలో ఘనా ఘనుడు అల్లాహ్ మాత్రమే. ఆయన కార ణంగానే ఈ జగత్తు ఉంది. ఆయనే మనందరి ఉనికికి కారకుడు.

మొదట్లో ప్రసంగం బాగానే సాగింది. కాని తర్వాత తర్వాత బరువైన పదాలు చోటు చేసుకున్నాయి. మౌలానా నిజం గానే చాలా గంభీర విషయాలు చెబుతు న్నారు. ఆయన తన కర్తవ్యాన్ని బాగానే నిర్వర్తిస్తున్నారు. క్రమక్రమంగా ఆయన తన స్వరాన్ని ఇంకాస్త పెంచారు. పిల్లల్లో అశాంతి బయలుదేరింది. కొందరు తమలో తాము ముచ్చట్లు చెప్పుకుం టున్నారు. ఆయన ప్రసంగం మొచ్చుకో దగినదే అయినప్పటికీ పిల్లల ముందు అది బూడిదలో పోసిన పన్నీరయింది.

అలీ మనసులో ఆలోచిస్తున్నాడు. ధర్మో పదేశం చేసే పద్ధతి ఇదేనా? పిల్లలకు బోధపడనటువంటి అత్యంత క్లిష్టతరమైన ఫిఖహ్ విషయాల్ని ఈ విధంగా వివరిం చడం సబబేనా? ఎంతో విలువైన ఈ ధర్మజ్ఞానం పన్నెండేసి సంవత్సరాల పిల్లల ముందు నిరుపయోగమై పోతుంది కదా!

అలీ ఇలా ఆలోచిస్తుండగానే ఏకధాటి గా రెండు గంటలు సాగిన ప్రసంగం ముగిసింది. అలసిసొలసి పిల్లందరూ మౌలానాకు సలామ్ చెప్పి ఎవరిళ్లకు వాళ్ళు వెళ్ళిపోయారు. 'మౌలానా! జుహ్ర్ నమాజు తర్వాత మా ఆతిథ్యాన్ని స్వీక రించండి, మీ రాక మాకు శుభద్రం' అని అన్నాడు అలీ.

భోజనానంతరం వారి సంభాషణ ధర్మ బోధ వైపు మళ్ళింది. మౌలానా అన్నారు: 'దేఖో అలీ సాబ్! నేడు ధర్మం కనుమరు గవుతూ కనబడుతుంది. అందరూ తమ పిల్లలను బాల్యం నుండి ఉత్తమ శిక్షణ ఇస్తూ స్వచ్ఛమైన ముస్లింలుగా తీర్చిదిద్దా ల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

అలీ: మౌలానా! క్షమించండి.. ధర్మం- ముందు మన జీవితంలో ప్రతిఫలించే టట్లుగా మనం ప్రయత్నించాలి. పిల్లల తల్లి దండ్రులు కూడా ప్రయత్నించాలి, ఉపాధ్యాయులు కూడా ప్రయత్నించాలి. పాఠ్య పుస్తకాలలో ఇతర కథలతోపాటు ధార్మిక పురుషుల గాథలు కూడా చేర్చ వచ్చు, తగిన సమయంలో పిల్లలకు ఇతర కథల మాదిరిగానే ఖురానీ గాథలు, సజ్జనులైన మన పూర్వీకుల జీవి తంలో చోటు చేసుకున్న సంఘటనలు, తారిఖ్ బిన్ జియాద్, ముహమ్మద్ బిన్ ఖాసిమ్, సలాహుద్దీన్ అయ్యూబీ లాంటి చారిత్రాత్మక పురుషుల కథలు కూడా విన్పించవచ్చు. తొలి దశలో పిల్లలకు ఈ మాత్రం తయారు చేస్తే చాలు. వాళ్ళకు ఈ వయసులో ఆరోగ్యవంతమైన శరీరం, ఆరోగ్యవంతమైన మనసు, నిర్మలమైన బుద్ధి, ఎన్నడూ అలసట లేకుండా పని చేయగల అద్భుతమైన శక్తి అవసరం. వాళ్ళను మరింత బలవంతులుగా చేయ వలసిన అవసరం ఉంది.

మౌలానా: **"అల్ మోమినుల్ ఖవియ్యు ఖైరుమ్ మినల్ మోమినిజ్జయీఫి"** నిజం బలం గలవాడికే ఆత్మ బలం ఉంటుంది. ఇన్ని రోజుల అనుభవం తర్వాత నేను నేర్చుకున్నాను. ఈ విధంగా కాకుండా మరేదయినా మంచి పద్ధతిలో వాళ్ళకు ధర్మబోధ చేయాలనే విషయం కూడా ఈ రోజు నాకర్థమయింది. బాల విహార్‌ను చూశాక నేనూ పిల్లల్ని చదివిస్తూ, వారిని ధార్మికంగా చైతన్యవంతుల్ని చేసే కార్యాని కి శ్రీకారం చుట్టాలన్న దృఢ సంకల్పంతో ఉన్నాను.

అలీ: మౌలానా! వాస్తవంగా ఈ మహత్కా ర్యాన్ని మీ వంటి పండితులు నిర్వహిస్తే మంచి ఉపాధ్యాయులు లేని కొరత కూడా తీరిపోతుంది. ఈ దిశగా వాస్తవమైన పని కూడా జరుగుతూ ఉంటుంది.

ఆ రోజు నుండి మౌలానాకు అలీకూ మధ్య పరిచయం పెరిగిపోయింది. వారి మధ్య ఉత్తరాల ద్వారా, టెలిఫోన్ ద్వారా కుశల ప్రశ్నలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఆయన సహాయంతో ధర్మ సందేహాలు తీర్చు కుంటున్నాడు అలీ. ఆయన కూడా ముఖ్య విషయాలలో అలీతో సలహాసంప్రతింపులు కొనసాగిస్తు న్నారు. కాలం గబా గబా గడిచి పోతూ ఉంది.....!

సెల్‌ఫోను మర్యాద



నేడు సెల్‌ఫోను చాలా మందికి ఒక స్టేటస్ సింబల్‌గా తయారవడం దని ఆవశ్యకతను చెప్పకనే చెబుతుంది. వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నాయకులు, సామాన్య ప్రజలు... ప్రతి ఒక్కరూ చేత పట్టుకుని ఉండటం మనం గమనిస్తాము. ఈ చుట్టి పరికరం ఎక్కడ ఉంటే 'ప్రపంచం ఓ కు గ్రామం' అన్న మాటను నిజం చేస్తూ కనబడుతుందో, అక్కడే అనేక అపశృతులకు సంయుతం కొంది వాచకం అవుతున్న దన్నది నిర్వివాదాంశం. కారణం దని తాలూకు మర్యాదల్ని మనిషి పాటించకపోవడమే. పరికరం ఏది చెడ్డది కాదు. కాని దన్ని మనిషి వినియోగించుకునే పద్ధతిని బట్టి అది వరంగానో, శాపంగానో మారుతుంది. ప్రతీ చోటుకి, సభకి, సమావేశానికి సంబంధించిన కొన్ని మర్యాదలుంటాయి. వాటిని పాటించినట్లయితే ఈ పరికరం అందరికి ఉప యోగకరంగా ఉంటుంది.

పులిని చూసి నక్క వాత పెట్టు కున్నట్టు

సభల్లో, సమావేశాల్లో, ప్రార్థనాలయాల్లో... ఇలా ఎక్కడ పడితే అక్కడ మాట్లాడటం కొందరి వ్యసనం గా తయారయింది నేడు. ఒక్కోసారి అనిపిస్తుంది - తోజ్ ఉమ్మాల్లాంటి మతో కార్యాలు చేస్తూ కూడా, కాబా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కూడా, విశ్వ జనులందరి మార్గదర్శక కేంద్రం అయిన ఆ పవిత్ర కాబా ప్రాంగణంలో ఉండి కూడా, అంత మంది దైవ భక్తుల్ని దైవ ధ్యానంలో తాదాత్మ్యం చెందుతూ చూస్తూ కూడా సెల్‌ఫోన్లో మాట్లాడుతుంటారు. అంత దూరం వచ్చి కూడా వారు ప్రశాంతంగా ప్రార్థనల్లో పాల్గొనలేక పోతున్నారంటే ఎంత దౌర్భాగ్యమో ఆలోచించండి! అసలు అంత కాంప మనిగే విషయాలే మంటాయి? పైగా ఫోన్లో మాట్లాడుతున్నామని చాలా మందికి తెలిసి రావాలని గట్టిగా మాట్లాడే ప్రబుద్ధులు కూడా లేకపోలేదు. అలాగే ప్రిస్టేజికి పోయి, పులిని చూసి నక్క వాత పెట్టుకున్న చందాన అవసరం లేకపోయిన ఖరీదైన ఫోన్లు కొని చేతులు కాల్చుకుంటున్నారు.

మర్యాదలు

ఇస్లాం ఆపాదమస్తకం శాంతి శ్రేయాల ధర్మం. అది అన్నింటిలోనూ మనిషి శ్రేయాన్ని, క్షేమాన్ని కోరుకుంటుంది. స్వయానికి నష్టం చేసుకోకూడదు. ఇతరులకూ నష్టానికి గురి చేయకూడదు అన్నది దని నీతి.

- వాహనం మీద వెళ్తేటప్పుడు ఎట్టి పరిస్థితిలోనూ సెల్ ఫోన్ మాట్లాడ వద్దు. ఒక పక్క శారీరక శ్రమ, మరోపక్క ఫోనులో సంభాషణ, ఇంకో పక్క రోడ్డు మీద ట్రాఫిక్... ఇలా చేయడం వల్ల తీవ్ర ఒత్తిడి కలిగిస్తుంది. ఆక్సిడెంటయితే మీకు, ఇతరులూ ఇబ్బంది. అంత అవసరం అన్నిస్తే ఎయిర్ ఫోన్ వాడటం మంచిది.
- విమానాల్లో ప్రయాణించేటప్పుడు, ఖరీదైన కంప్యూటర్లు ఉన్న గదుల్లో ఉన్నప్పుడు సెల్‌ఫోన్ నోరు నొక్కి పెట్టడం మంచిది. ఎందుకంటే దని ఫ్రీక్వెన్సీస్, అక్కడున్న రేడియో కమ్యూనికేషన్స్‌కి అంతరాయం కలిగిస్తాయి. అందుకే విమానాల్లో ఫోన్ ఆఫ్ చేయమని చెబుతారు. అయినా ఏమవు తుందో చూద్దామని ప్రయత్నించే అతి తెలివిపరుల్ని మనం చూస్తుంటాము.
- సభల్లో, సమావేశాల్లో ఫోన్ ఆఫ్ చేయటం మంచిది. అంతగా అవసరమనుకుంటే వైబ్రేషన్‌లో పెట్టేకోండి. ఫోను వచ్చినప్పుడు నంబరు చూసి, అత్యవసరం అనుకుంటే "ఎక్స్‌క్యూజ్‌మీ" అని చెప్పి పక్కకు వెళ్ళి, మెల్లిగా మాట్లాడండి.
- సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు గొంతు పెంచి మాట్లాడకండి. వీలైతే చెయి నోటికి అడ్డంగా పెట్టి నెమ్మదిగా మాట్లాడండి. మీరున్నది హోటల్ కావచ్చు, పార్కు కావచ్చు, ఆఫీసు కావచ్చు, ప్రార్థనాలయం కావచ్చు... ఆక్కడున్న పక్కవారి ప్రశాంతతకు భంగం కలిగించే హక్కు మీకు లేదు. ఈ కారణంగానే కొన్ని ప్రార్థనాలయాల్లో, ఆఫీసుల్లో ఫోన్లు మూగ బోయేలా బారింగ్ చేశారు.
- సెల్‌ఫోన్ వీలైనంత తక్కువ సేపు మాట్లాడండి. చెవి వద్ద పెట్టుకుని ఎక్కువ సేపు వింటే ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. వాటిని ఇక్కడ పేర్కొనటం లేదు. ఎందుకంటే ఏమీ లేక పోయినా ఉకొంచుకుని ఆరోగ్యం పాడు చేసుకునే వారు కూడా ఉంటారు గనక.
- వీలైనంత వరకు మీ సెల్‌ఫోన్, కుడి జేబులో పెట్టుకోండి. ఎడమ వైపు అంటే గుండె ఉన్న వైపు పెట్టుకోవడం మంచిది కాదని అనుభవజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అలాగే ఎక్కువ సేపు చేతిలో పట్టుకు తిరగడం కూడా మంచిది కాదు అని న్యూరాలజిస్టుల సలహా.

చిన్న సలహా

20 ఏళ్ళ లోపు గల మీ పిల్లలకు సెల్ ఫోన్ అలవాటు చేయకండి. దని వల్ల శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక వైకల్యాలు కూడా కలుగవచ్చు. అదే విధంగా ఎక్కడకెళ్ళినా జేబులోంచి తీసి టేబుల్ మీద పెట్టడం మానుకోండి. మర్చిపోతే గల్లంతే!

ఇంత బిల్డప్ అవసరమంటారా?



"హలో హా ఆర్యా... నేను ఇక్కడ ఒక సమావేశంలో ఉన్నాను. కొంచెం లేటు అవ్వచ్చు".

"వచ్చేటప్పుడు లిబ్వానీ రొట్టె పట్టుకు రండి".

"ఓకే.. ఓకే.. ఇంకా ఏం కావాలో చెప్పు. ఆప్టరాల్ నెక్లెస్సే కదా!"

"మీ మతి మండ, నెక్లెస్ కాదు లిబ్వానీ ఖుబుజ్. మొన్న తిసుకొచ్చిన బకాలాకెళ్ళవద్దు. ఖుబుజ్ ఫ్యాక్టరీకెళ్ళి తీసుకురండి.

"ఆల్‌రైట్. వేరే జ్యూలరీ షాపులోనే తెస్తానులే. ఎన్ని నెక్లెస్సులు కావాలి".

"మీ పైత్యం పాడయిపోనూ! ఎక్కడి నుండి మాట్లాడుతున్నారు? కొంపతీసి పిచ్చాసుపత్రిలో ఏమన్నా ఉన్నారా? బోలెడన్ని అప్పులు పెట్టుకుని ఎందుకీ డాంబికాలు... పొద్దున్నుంచు ఇద్దరు అప్పుల వారి కాల్స్ వచ్చాయి ఇండియా నుండి".

"వెరిగుడ్! పంక్షన్‌లో మాట్లాడమని ఇద్దరు పోన్ చేశారా? వాళ్ళను రెండు నెలల దాకా కుదరదని చెప్పి పంపలేకపోయావా? డేట్స్ అస్సలు ఖాళీ లేవు".

"ఓ లమ్మోలమ్మో! మీకు నిజంగానే జిన్ ఆవహించినట్లుంది. వచ్చేటప్పుడు మౌల్వీ సాబ్ గారితో ఒకసారి కలిసి రండి, ఎందుకైనా మంచిది".

"ఓకే... ఒకే.. యూ సిల్లీ! ఏమిటి.. రెండు గాజులు, ఒక వడ్డాణం కూడా తెమ్మంటావా? అదెంత పని, తప్పకుండా తెస్తాను. మళ్ళి మళ్లీ ఫోన్ చేయకుండా ఇంకా ఏంఏం కావాలో ఒకేసారి చెప్పెయ్యి" అంటూ ఫోన్ నొక్కెసాడు. తనేమిటో, తన స్థాయి ఏమిటో తనకు తన భార్యకు బాగా తెలుసు. కానీ పక్కన విన్నవారు మాత్రం అబ్బో! ఘటికుడే అనుకున్నారు. కొందరు ఆకు రౌడీలు, బలాదూర్ తిరిగేవాళ్లు ప్రవర్తించే ధోరణి ఇది.



LEADERSHIP

L **Leading The Team**
ఒకే లక్ష్యం వైపు
జట్టును నడిపించటం

ఉత్తమ శీలం కలిగి ఉండాలి.

E **Envision And Energise**
భవితను దర్శించటం, శక్తియుక్తుల్ని
సమకూర్చుకోవటం

తగిని వ్యక్తిని తగిన పనిలో
నియమించాలి.

A **Attitude**
సరైన వైఖరిని అలవర్చుకోవటం

సాధించిన విజయాన్ని సమిష్టి
సాఫల్యంగా ప్రకటించాలి.

D **Decision Making**
సరైన నిర్ణయం తీసుకోవడటం

స్వీయ మరియు సభ్యుల శిక్షణతో
పాటు పర్యవేక్షణ అవసరాన్ని
గుర్తించాలి.

E **Effective Self Management**
స్వయం నిర్వాణా వ్యూహాన్ని
నిర్మించుకోవటం

నిర్లిప్తత, నిరాశ, బద్ధకం, వాయిదాల
వ్యాధికి దూరంగా ఉండాలి.

R **resoerce And Strategy Planing**
వనరులను గుర్తించటం, వ్యూహాత్మకంగా
ఉపయోగించుకోవటం

ఎదిగేకొద్దీ ఒదిగి ఉంటూ, అణుకువ
సమ్మిళిత అభినయాన్ని ప్రదర్శించ
గలగాలి..

S **Stress Managment**
ఒత్తిడులను ఎదుర్కొవటం

H **Hypotic Motivation**
సమ్మోహనాత్మకంగా ప్రేరణను
కలిగించటం

సమస్య మూలాలను గుర్తించి తగిన
ప్రణాళిక ఏర్పరచుకోవాలి.

I **Innovative Thinking And Change**
కొత్త కోణంలో ఆలోచించటం,
మార్పులు తీసుకు రావటం

P **Perfect Communication**
స్పష్టమైన భావ ప్రసారం చేయటం

అవసరానికనుగుణంగా సర్దుకు
పోవాలి.

చిత్తశుద్ధి, అంకిత భావం కలిగి
ఉండాలి.



الإدارة العامة للهجرة

General Department of Immigration

بالتعاون مع لجنة التعريف بالإسلام

الإدارة العامة للهجرة

وزارة الداخلية

ضوابط مغادرة الأجانب المخالفين لقانون الإقامة

అనధికారికంగా కువైట్‌లో ఉంటున్న ఆంధ్ర వాసులకు విజ్ఞప్తి

తెలుగు

1) కువైట్ ప్రభుత్వం వెలువరించిన మమ్‌నూ సఫర్ నియమాల ఉల్లంఘనకు పాల్పడకుండా, అకామా సమస్యలు ఉండి స్వదేశానికి వెళ్ళాలనుకున్న వారికి 01-03-2011తేదీ నుండి 30-06-2001 తేదీ వరకు ఇక్కడి అమీరు కల్పించిన వీలునామా 17/59 నెంబరు లీత్యా అన్ని విధాల జుర్మానాల నుండి మినహాయింపు ఇవ్వబడింది.

2) ఎవరైతే ఇక్కడే ఉండగోరుతున్నారో, వారు అకామా నియమ ఉల్లంఘనకుగాను గరామా కట్టి స్రస్తుతం ఉన్న వారి స్థితిని చక్కబెట్టుకోగలరు,

3) ఎవరైతే పై పేర్కొనబడిన వ్యవధి లోపల అకామా నియామాలను వ్యతిరేకిస్తూ పట్టు బడతారో వారిని తక్షణమే కువైట్ నుండి వెలువేయడం జరుగుతుంది.
ఇక్కడి రూల్స్ లీత్యా ఏదైనా సమస్య ఉంటే తప్ప.

4) చివరి న్యాయ నియమ ఉల్లంఘనకు పాల్పడకుండా ఏ వ్యక్తి అయితే కువైట్ వదలి వెళుతాడో అతడు తిరిగి మళ్ళీ కువైట్ వచ్చే వీలుంటుంది. అయితే అది ఇక్కడి ఖానూన్ నియమానికి లోబడి ఉంటుంది.

5) అనధీకారికంగా ఉంటూ కూడా ఎవరైతే నిర్ధారిత వ్యవధి లోపల కువైట్‌ని వీడి వెళ్లరో వారిపై అన్ని విధాల శిక్షలు అమలవుతాయి. వారికి అకామా అనుమతి లభించదు. ఒకవేళ పట్టుబడితే తక్షణమే వారిని సాఫర్ చేయడం జరుగుతుంది.
తిరిగి మళ్ళీ కువైట్‌కి వచ్చే వీలు కూడా వారికి లభించదు.

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

رحمة للعالمين ...

اتصل نصل 22444117 الخط الساخن : 97600074
www.ipc.org.kw

الرئيسي الشهداء الجهراء المنقف خيطان الصباحية السالمية الروضة
22511301 25733263 23620332 24711141 23723002 24558830 25231015 22444117
66500590 99868285 97599699 99313514 97798222 97600074